


ఆర్ఎన్ఐ/2009/ 28733

స్థాపితం : 2003

# ఆంధ్రనాడు

తెలుగు దినపత్రిక

సంపుటి : 22 సంచిక: 214 తిరుపతి తేది : శుక్రవారం 04 జులై 2025 పేజీలు : 8 ధర : రూ.6 PUBLISHED FROM TIRUPATI, CHITTOOR, ANNAMAIAH, ANANTHAPUR DISTRICTS

## ప్రభుత్వ వనరుల్ని దోచుకోవడమే తప్పా...

సమాజానికి చిల్లి గవ్వ ఇవ్వనివారు

# పీ-4పై విమర్శలా..?



- బనకచర్లతో ఎవరికీ నష్టం లేదు.
- మామిడి రైతుల సమస్యలు తీరుస్తాం.. రైతులకు మాపై నమ్మకం ఉంది.
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**శాంతిపురం- ఆంధ్రనాడు, జూలై 03:**

చిల్లిగవ్వ ఇవ్వని వారు పీ-4 విధానాన్ని విమర్శిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. పేదరికం తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ముందుకెళ్తుంటే.. దాన్ని అడ్డుకునేందుకు కొందరు రకరకాల విమర్శలు చేస్తున్నారని చంద్రబాబు అన్నారు. కుప్పం నియోజకవర్గ రెండవ రోజు పర్యటనలో భాగంగా శివపురం లోని తన స్వగృహంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు వివిధ అంశాలపై స్పందించారు. మీడియా సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "పేదల్ని ఆదుకునేందుకు మార్గదర్శకుల్ని అన్వేషిస్తుంటే ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వ వనరుల్ని దోచుకోవడం తప్ప చిల్లిగవ్వ ఖర్చు పెట్టని వాళ్లు రాజకీయాలు చేస్తున్నారు. సామాజిక బాధ్యత కింద సమాజానికి ఏదైనా చేస్తూనే ఉండాలి. గతంలో జన్మభూమి పిలుపునిచ్చాను, ఇప్పుడు పీ4 పేరిట కార్యక్రమం చేపట్టాం. గతంలో నేను చేసిన సాయంతో బాగా చదువుకుని అమెరికాకు వెళ్లి డబ్బులు సంపాదించిన వ్యక్తులు ఇప్పుడు మార్గదర్శకులుగా మారుతున్నారు. కుప్పం నియోజకవర్గంలోని తిమ్మరాజుపల్లి గ్రామ పేదలను పీ4 ద్వారా ఆదుకుంటామని ఓ కుటుంబం ముందుకు వచ్చింది. ఈ స్ఫూర్తినే నేను కోరుకుంటున్నాను. ప్రజలు సహకరిస్తుంటే.. కొందరికి నచ్చడం లేదు. కానీ ప్రభుత్వం తనపని తాను చేసుకునిపోతూనే ఉంటుంది. ఆర్థిక అసమానతలు తగ్గించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే మా లక్ష్యం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం లేదు**

బనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ నష్టంలేదు. కొందరు దీనిపై అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారు. తెలంగాణాలో చాలా ప్రాజెక్టులకు నేనే శంకుస్థాపనలు చేశా. గోదావరిలో నీళ్లు ఎగువన ఉన్న రాష్ట్రాలు, దిగువన ఉన్న రాష్ట్రాలూ వినియోగించుకోవచ్చు. రెండు వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి... ఆ నీటిని వాడుకుంటే రెండు రాష్ట్రాలకూ ప్రయోజనం. గోదావరిపై తెలంగాణా కట్టిన ప్రాజెక్టులను నేను వ్యతిరేకించలేదు. రాబోయే రోజుల్లో అతిపెద్ద సవాలు ఆరోగ్యమే. పేదలకు ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా అత్యాధునిక సౌకర్యాలనూ పేదలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. కుప్పంలో టాటా భాగస్వామ్యంతో డీజీ నెర్వ్ సెంటర్ ప్రారంభించాం. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాం. నా నియోజకవర్గం కుప్పంలో ఇంటింటికీ ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించా. తెలుగుదేశం పార్టీకి ఓ యంత్రాంగం ఉంది. మాది కేడర్ బేస్డ్ పార్టీ. నెల రోజులపాటు జరిగే కార్యక్రమంలో లీడర్లు.. కేడర్ అంతా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తారు. అలాగే లోటుపాట్లు ఏమైనా ఉన్నా.. తెలుసుకుంటారు." అని సీఎం వెల్లడించారు.కూటమి ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తోంది. సమర్ధవంతంగా సమస్యల్ని పరిష్కరిస్తాం. తల్లికి వందనం పథకాన్ని ఏడుగురు పిల్లలు ఉన్నా ఇచ్చాం. ఒక్క కుటుంబానికి రూ.1.05 లక్షలు లబ్ది కలిగింది. పేదల సేవలో ద్వారా 64 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. ఏడాదికి 34 వేల కోట్లు వ్యయం చేస్తున్నాం. ముందుగా చెప్పినట్టే ఏప్రిల్ నెల నుంచే పెంచిన పెన్షన్లు ఇచ్చాం. వాలంటీర్లు లేకపోతే పెన్షన్లు ఇవ్వలేమని నానా యాగీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డులు తారుమారు చేసేశారు. ప్రజలు చేస్తున్న 10 ఫిర్యాదుల్లో 8 భూ వివాదాలవే ఉంటున్నాయి. బ్లాక్ చెయిన్ ద్వారా ఈ సమస్యను సరిచేస్తున్నాం. గతంలో ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ల్యాండ్ రికార్డులు నిర్వహించిన రాష్ట్రం. మంచి రెవెన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం నాశనం చేసింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా మామిడి రైతులను

- మిగతా 2లో..



## మోడీకి ఘనా జాతీయ గౌరవ పురస్కారం

- 'ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' పురస్కారాన్ని అందజేసిన ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామనీ మహామా

**న్యూఢిల్లీ - ఆంధ్రనాడు, జూలై 3 :**

ప్రధాని నరేంద్ర మోడీకి ఘనా జాతీయ గౌరవ పురస్కారం 'ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' లభించింది. మోడీ రాజనీతిజ్ఞత, ప్రభావవంతమైన ప్రపంచ నాయకత్వాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ పురస్కారాన్ని అందజేశామని ఘనా తెలిపింది. ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామనీ మహామా బుధవారం మోడీకి ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ విషయాన్ని మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా తెలియజేశారు. ఈ పురస్కారం పొందడం గౌరవంగా, గర్వంగా భావిస్తున్నానని మోడీ తెలిపారు.

## 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు



**న్యూఢిల్లీ- ఆంధ్రనాడు, జూలై 3 :**

జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. ఆగస్టు 21 వరకు నెల రోజుల పాటు సభా కార్యకలాపాలు జరగనున్నాయి. ఈ మేరకు పార్లమెంట్ సమావేశాల షెడ్యూల్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలినట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దిన వేడుకలు ఉన్నందున 13, 14 తేదీల్లో సమావేశాలు

- మిగతా 2లో..

## ఏపీలో మోడల్ ఎడ్యుకేషన్ తీసుకొస్తాం

- 'మనబడికి మహా న్యూస్' కార్యక్రమాన్ని ప్రశంసించిన మంత్రి నారా లోకేశ్
- ప్రభుత్వ పాఠశాలల్లోని సంస్కరణలను చూపించడంపై హర్షం వ్యక్తం
- సోషల్ మీడియా వేదికగా మహా న్యూస్ ఛానల్‌కు అభినందనలు
- ఛానల్ యాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు



**అమరావతి - ఆంధ్రనాడు, జూలై 3 :**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన సంస్కరణలు, వాటి ద్వారా వస్తున్న సానుకూల ఫలితాలపై 'మనబడికి మహా న్యూస్' పేరిట ప్రత్యేక కథనాలను ప్రసారం చేస్తున్న 'మహా న్యూస్' ఛానల్‌ను ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా

- మిగతా 2లో..

## ప్రపంచానికే నమూనాగా కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్....

- గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు
- రోగుల వ్యక్తిగత వివరాలను డిజిటల్‌గా నిర్వహించేలా నెర్వ్ కేంద్రం...
- టెక్నాలజీతో వైద్య ఖర్చులు తగ్గించండి...
- రాష్ట్రంలో దశలవారీగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు..
- రాష్ట్రంలో తొలి కేంద్రాన్ని కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు...




**కుప్పం-ఆంధ్రనాడు, జూలై 3 :**

రోగుల వైద్య రికార్డులను అస్పత్రులు, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలతో అనుసంధానం చేస్తూ ప్రపంచానికే ఆదర్శంగా కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ ను తీసుకురావడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కలిసి కుప్పం ఏరియా ఆసుపత్రిలో పైలట్ ప్రాజెక్ట్ గా డిజిటల్ నెర్వ్ సెంటర్ ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుప్పం నియోజకవర్గంలోని 13 ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలను డిజినెర్వ్ సెంటర్ తో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. "రెండో దశలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అనుసంధానిస్తాం. ఆ తదుపరి దశలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామన్నారు.

- మిగతా 2లో..

### కరేడు భూముల జోలికొస్తే
## చూస్తూ ఊరుకోం

- నెల్లూరు జిల్లా కరేడు రైతుల ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు
- ఇండోసోల్ సోలార్ ప్లాంట్ కోసం భూసేకరణపై పీసీసీ చీఫ్ షర్మిల ఆగ్రహం
- గ్రామ సభలు లేకుండా నోటిఫికేషన్ ఇవ్వడం నియంతృత్వ పోకడ అని విమర్శ
- మూడు పంటలు పండే భూములను లాక్కోవద్దని ప్రభుత్వానికి డిమాండ్
- భూసేకరణ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని షర్మిల హెచ్చరిక

2లో

## 21 నుంచి పార్లమెంట్
# వర్షాకాల సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

ఉండవని తెలిపారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రవాద దాడిపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. ఈ సమావేశాల్లోనే బీమా సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశముంది. బీమా రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని 100 శాతానికి పెంచుతున్నట్లు తెలుస్తోంది. బిల్లు ముసాయిదా సిద్ధంగా ఉంది. పహల్గాం ఉగ్రదాడి, ఆ తరువాత చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన విషయాలపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో చర్చించాలని ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్–పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై కూడా ఈ సందర్భంగా చర్చించాలని పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో వర్షాకాలపు సమావేశాలు వాడి వేడిగా జరిగే అవకాశముంది. గతలో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు రెండు భాగాలుగా జరిగాయి. మొదటి సమావేశం జనవరి 31న ప్రారంభమై ఫిబ్రవరి 13 వరకూ కొనసాగింది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల రెండవ భాగం మార్చి 10న ప్రారంభమై ఏప్రిల్ 4న ముగిసింది.

# ఏపీలో మోడల్ ఎడ్యుకేషన్ తీసుకొస్తాం

(మొదటిపేజీ తరువాయి)

తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మేము చేపట్టిన సంస్కరణలు, వాటి ఫలితాలు "మనబడికి మహా న్యూస్" పేరుతో ప్రసారం చేస్తున్న మహా న్యూస్‌కు అభినందనలు. దేశంలోనే సమున్నతంగా నిలిచేలా కూటమి ప్రభుత్వం ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకొచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల నుంచి ఒకేసారి మహా న్యూస్ చేస్తున్న ఈ ప్రసారాలు ప్రభుత్వ విద్యా వికాసానికి ఎంతో దోహదం చేస్తాయి. తొలిసారిగా ప్రభుత్వ విద్యాలయాల్లో జరిగిన మంచి గురించి నాన్ స్టాప్ కథనాలు చేస్తున్న మహా న్యూస్ యాజమాన్యానికి, జర్నలిస్టులకు, సిబ్బందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అంటూ ట్వీట్ చేశారు.

## కరేడు భూముల జోలికొస్తే
# చూస్తూ ఊరుకోం

- నెల్లూరు జిల్లా కరేడు రైతుల ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు
- ఇండోసోల్ సోలార్ ప్లాంట్ కోసం భూసేకరణపై పీసీసీ చీఫ్ షర్మిల ఆగ్రహం
- గ్రామ సభలు లేకుండా నోటిఫికేషన్ ఇవ్వడం నియంతృత్వ పోకడ అని విమర్శ
- మూడు పంటలు పండే భూములను లాక్కోవద్దని ప్రభుత్వానికి డిమాండ్
- భూసేకరణ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని షర్మిల హెచ్చరిక

నెల్లూరు – ఆంధ్రనాడు, జూలై 3 :



నెల్లూరు జిల్లా కరేడులో ఇండోసోల్ కంపెనీ సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రభుత్వం చేపట్టిన భూ సేకరణపై ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పచ్చని పొలాలను నాశనం చేసి పరిశ్రమలు పెట్టాలనుకోవడం దారుణమని, కరేడు రైతుల భూముల జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ కంపెనీకి అనుమతులు ఇస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏకంగా ఊరినే ఖాళీ చేయించేలా భూములు కేటాయించాలని చూడటం అన్యాయమని పేర్కొన్నారు. ఈ మేరకు కరేడు రైతులు చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. "కరేడు రైతులది బతుకు పోరాటం. ఊరిని చంపి పరిశ్రమ పెడతాం అంటే చూస్తూ ఊరుకునేది లేదు. కరేడు భూములు జోలికొస్తే రైతుల పక్షాన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం. పచ్చటి పొలాల్లో ప్రజా అభిప్రాయం సేకరించకుండా భూ సేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గం. ఇది కూటమి ప్రభుత్వ నియంత పోకడకు నిదర్శనం. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండోసోల్ సోలార్ కంపెనీకి 8,458 ఎకరాలు దారాదత్తం చేస్తామనడం ద్రోహం. గత వైసీపీ ప్రభుత్వం షిరిడీ సాయి అనుబంధ కంపెనీకి అనుమతులు ఇస్తే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం భూ సేకరణకు కనీసం గ్రామ సభలు పెట్టలేదు. మూడు పంటలు పండే పచ్చటి పొలాల్లో పరిశ్రమ వద్దంటున్న రైతుల గోడు వినలేదు. ఇండోసోల్ కంపెనీకి అదనంగా భూములు కేటాయించి, ఊరినే ఖాళీ చేయించాలని చూస్తున్నారు. శాంతియుత ఉద్యమం చేసే కరేడు గ్రామ ప్రజలను నిర్బంధించడాన్ని, అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. వెంటనే భూసేకరణకు ఇచ్చిన నోటిఫిషన్ ను రద్దు చేయండి. సోలార్ ప్లాంట్ ఏర్పాటుపై కరేడు గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తీసుకోండి. గ్రామ సభలు నిర్వహించండి. రైతుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించండి. పరిశ్రమల ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు... అలా అని రైతుల శవాల మీద అక్రమంగా భూసేకరణ చేయాలని చూస్తే మాత్రం సహించేది లేదు" అంటూ ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## రుణాల్లో
# కూరుకుపోతున్న రైతులు..
## – ఉదాసీనంగా మోడీ ప్రభుత్వం

న్యూఢిల్లీ – ఆంధ్రనాడు, జూలై 3 :

రైతులు రోజురోజుకి రుణాల ఊబిలో కూరుకుపోతున్నా మోడీ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. మహారాష్ట్రలో జనవరి–మార్చి మధ్య 767 మంది రైతులు మరణించారన్న నివేదికపై గురువారం ఆయన మాట్లాడారు. రుణమాఫీ, పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కోసం రైతులు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం విస్మరించిందని మండిపడ్డారు. రైతు మరణాలు, రాష్ట్రంలో సోయాబీన్ సాగుదారు లకు బకాయిలు చెల్లించకపోవడాన్ని విమర్శిస్తూ బుధవారం ప్రతిపక్షాలు రాష్ట్ర అసెంబ్లీ నుండి రెండుసార్లు వాకౌట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది జనవరి – మార్చి మధ్యలో సుమారు 767మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని కాంగ్రెస్ నేత విజరు వాడేట్టివార్ అసెంబ్లీకి తెలిపారు. వీరిలో 200 మందిని రైతు సాయానికి అనర్హులుగా ప్రకటించారని, 194 కేసులపై విచారణ పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు.

## ప్రభుత్వ వనరుల్ని దోచుకోవడమే తప్పా..!
# పీ4పై విమర్శలా?

సమాజానికి చిల్లిగవ్వ ఇవ్వని వారు





(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం ఆదుకుంటోంది. గతంలో ఎప్పుడైనా మామిడికి అదనంగా రూ.4 ఇచ్చి కొనుగోలు చేశారా..? ఈసారి దిగుబడి బాగా వచ్చింది, అంతర్జాతీయ మార్కెట్లో సమస్య ఏర్పడింది. పండించిన పంటకు విలువ జోడింపు, ఫుడ్ ప్రాసెసింగ్ చేయాల్సి ఉంది. మామిడి రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. పల్ప్ కంపెనీలు సిండికేట్ అయ్యాయనీ అంటున్నారు.

దీన్ని సెట్ చేస్తాం. శవరాజకీయాలు చేసిన వారు ఇప్పుడు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారు. మామిడి రైతుల సమస్యలను మేం పరిష్కరిస్తాం.. మాపై రైతులకు నమ్మకం ఉంది. గతంలో డ్రిప్ ఇరిగేషనుకు నిధులు ఇచ్చారా..? ఏనాడైనా హార్టికల్చర్ సాగును పట్టించుకున్నారా..? ఇప్పుడేదేదో మాట్లాడితే రైతులు నమ్మరు. అన్నదాత సుఖీభవకు మేం రూ.20 వేలు ప్రకటించాం. గత ప్రభుత్వం 7 వేలే ఇచ్చింది." ఇని చంద్రబాబు చెప్పారు. ఫేక్ ప్రచారం.. ఫేక్ రాజకీయం.. ఫేక్ ప్రచారాలతో రాజకీయాలను దిగజారుస్తున్నారు. కరుడుగట్టిన నేరస్తులు ఆర్థిక ఉగ్రవాదుల్లా అవినీతి చేశారు. వాళ్ల కార్యకర్త వాళ్ల కారు కిందపడితే మానవత్వంతో ఆస్పత్రికి తీసుకెళ్లాలి. సామాజిక స్పృహతో వ్యవహరించి ప్రమాదానికి గురైన వ్యక్తిని ఆస్పత్రికి తీసుకెళ్లాలి. కనీసం నిలబడకుండా, అతని మనుషులు ప్రమాదానికి గురైన వ్యక్తిని కుక్కపిల్లలా పక్కన పడేసి పోయారు. మృతుడి భార్యను పిలిపించి బెదిరించి రాజకీయ ప్రకటనలు చేయిస్తున్నారు. రాజకీయ ముసుగు వేసుకున్న రౌడీల్లా అరాచకాలు చేస్తున్నారు.

ఇలా అరాచకాలు, అక్రమాలు చేస్తూ రాష్ట్రానికి పెనుసవాలుగా మారుతున్నారు. ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. వారిని దూరంగా పెట్టాలి." అని ముఖ్యమంత్రి సూచించారు.



## ప్రపంచానికే నమూనాగా
# కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్....





(మొదటిపేజీ తరువాయి)

ఆయుష్మాన్ భారత్ తో పాటు ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని కూడా సమన్వయం చేస్తామన్నారు. వ్యక్తుల హెల్త్ హిస్టరీని డిజిటలైజ్ చేయడంతోపాటు.. మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలో టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రారంభించమన్నారు. కుప్పంలో అమలు చేస్తున్న డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రపంచానికే నమూనాగా మారుతుంది. డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా వైద్య రంగంలో అత్యుత్తమ సాంకేతికతను కూడా సమన్వయం చేస్తాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి ఆధునిక పరిజ్ఞానాన్ని కూడా దీనికి అనుసంధానిస్తాం. డిజినెర్వ్ సెంటర్ తో ఏఎన్ఎంలు, అంగన్వాడీలతోనూ అనుసంధానం చేయాలని ఆదేశించారు.

**టెక్నాలజీతో వైద్య ఖర్చులు తగ్గించండి...**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వైద్య ఖర్చులు తగ్గించేలా చూడాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. బడ్జెట్లో వైద్యారోగ్యానికి రూ.19 వేల కోట్ల వ్యయం అవుతోందని టెక్నాలజీ వినియోగం ద్వారా దీన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని అన్నారు. "డేటా లేక్ ద్వారా, డేటా కలెక్షన్ ద్వారా వ్యక్తులకు అందించాల్సిన చికిత్సకు అవసరమైన ఔషధాలను కూడా అందించొచ్చు. ప్రివెంటివ్ హెల్త్, రియల్ టైమ్ మోనిటరింగ్ లాంటి అంశాలను పరిశీలించాలి. కాస్ట్ ఎఫెక్టివ్ వేరబుల్స్ ద్వారా గర్భిణుల ఆరోగ్యాన్ని కూడా నిరంతరం తనిఖీ చేసేలా కార్యాచరణ చేపట్టండి. మొబైల్ మెడికల్ యూనిట్స్ ద్వారా ప్రతీ మూడు నెలలకూ రక్త పరీక్షలు నిర్వహించాలి." అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

**రాష్ట్రంలో దశలవారీగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు..**

కుప్పం నియోజకవర్గంలో ఏర్పాటైన రాష్ట్రంలోని తొలి డిజిటల్ నర్వ్ సెంటర్ ద్వారా రోగులకు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆస్పత్రులు, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలు అనుసంధానం అయ్యాయి. టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలోని 13 ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాల నుంచి డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు ప్రజలు వినియోగించుకోనున్నారు.

డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఏరియా ఆస్పత్రి– 13 పీహెచ్సీలు, 92 విలేజ్ హెల్త్ సెంటర్లను అనుసంధానించారు. వ్యక్తిగత వైద్య రికార్డుల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండేలా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు అందించనుంది. సకాలంలో రోగ నిర్ధారణ, వైద్య నిపుణుల అప్పాయింట్మెంట్, వ్యక్తిగత కౌన్సిలింగ్ తదితర సేవల్ని డిజిటల్ నెర్వ్ సెంటర్ అందించనుంది. వర్చువల్ విధానంలోనూ రోగికి వైద్య నిపుణుల్ని అందుబాటులోకి తీసుకువచ్చి చికిత్స అందించే వెసులుబాటు కలుగనుంది. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలు, ప్రైవేటు ఆస్పత్రులతో అనుసంధానం కూడా నెర్వ్ సెంటర్ ద్వారా చేసుకునేందుకు అవకాశం ఏర్పడింది. రోగనిర్ధారణ, ఆరోగ్య సేవలు, స్క్రీనింగ్ టెస్టులు, తదుపరి అంశాలు కూడా ఫాలో అప్ ఉండేలా డిజి నెర్వ్ సెంటర్ ద్వారా రోగులకు సేవలు అందుతాయి. ప్రజారోగ్యానికి సంబంధించి అన్ని వివరాలను ఒక్క చోట చేర్చేలా డిజి నెర్వ్ సెంటర్ తొలివిడతగా కుప్పంలోనూ, రెండో దశలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలను విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలను అందుబాటులోకి ప్రణాళిక రూపొందించారు.

అనంతరం పీహెచ్సీలకు చెందిన హెల్త్ ఆఫీసర్లతో వర్చువల్ గా చంద్రబాబు సంభాషించారు. వైద్య సేవల్ని మరింత విస్తృతం చేసేందుకు వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులకు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు, కలెక్టర్ సుమిత్ కుమార్, కుప్పం ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, టాటా కన్సల్టెన్సీ అధికారులు పాల్గొన్నారు.





## ప్రభుత్వాసుపత్రిలో సమస్యలు పరిష్కరించండి

**- ఆరోగ్యశాఖ మంత్రికి వినతి**



**రామకుప్పం- ఆంధ్రనాడు, జూలై 3:** చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గపర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు శ్రీ త్య కుమార్ యాదవ్‌కి రామకుప్పం మండలం బిజెపి నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది ముఖ్యంగా రామకుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంకా అదనంగా ఇద్దరు డాక్టర్లను నియమించాలని ఆసుపత్రిని విస్తరించాలని ఇంకా పలు సమస్యలపై పరిష్కారం కొరకు విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షుడు జగదీష్ నాయుడు చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి రామకుప్పం మండలం బిజెపి కన్వీనర్ మరియు స్టేట్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ ఆంజనేయులు బిజెపి రామ కుప్పం మండల మాజీ ప్రధాన కార్యదర్శి బి నాగరాజు మాజీ ఎంపీటీసీ రాణి జనార్ధన్ రెడ్డి పలమనేరు నియోజకవర్గం బిజెపి కన్వీనర్ విజయ్ కుమార్ పలువురు వినతిపత్రం సమర్పించారు మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## గణనాధుని సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి



**కాణిపాకం- ఆంధ్రనాడు, జూలై 03:**త గణనాధుని సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎన్. వి అంజరయ.కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.విఅంజరయ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శిం చుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన దేవస్థానం డీ.ఈ.వో సాగర్ బాబు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఐరాల డి.టి మహేష్, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గణనాథుడి బ్రహ్మోత్సవాలపై ఉభయదారులతో సమీక్ష సమావేశం

**- ఆలయ ఈవో పెంచల కిషోర్**



**కాణిపాకం- ఆంధ్రనాడు, జూలై 03:** శ్రీస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలపై 14 గ్రామాల ఉదయదారులతో సమీక్షా సమావేశం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలపై 14గ్రామాల ఉదయ దారులతో సమీక్ష సమావేశం 6.7.2025.వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకి శ్రీమణికంఠేశ్వర స్వామి దేవాలయంలో సమావేశం ఏర్పాటు చేయుట జరుగుతుంది, కావున పరిపాలన విభాగం, ఇంజనీరింగ్ విభాగం, ఆలయ సిబ్బందికి తెలియజేయడమేమనగా శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించు విషయంపై చర్చించుటకుగాను శ్రీ మణికంఠేశ్వర స్వామి దేవాలయంలో ఆరవ తేదీ. ఏడో నెల .2025 సంవత్సరం , ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు హాజరు కావాల్సిందిగా కోరడమైనదని కాణిపాకం ఆలయ కార్య నిర్వహణ అధికారి పెంచల కిషోర్ తెలియజేశారు.

## ద్రౌపదీ ధర్మరాజుల పట్టాభిషేకం

**- కార్యక్రమానికి పట్టువస్త్రాలు సమర్పించిన సుచిత్ర కన్నయ్య నాయుడు**

**ఐరాల- ఆంధ్రనాడు, జూలై 03:**

ద్రౌపతి ధర్మరాజుల పట్టాభిషేకం కార్యక్రమానికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఐరాల జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు. గురువారం చిత్తూరు రూరల్ కుర్చీవేడు గ్రామంలో ఘనంగా ద్రౌపతి ధర్మరాజుల పట్టాభిషేకం కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమానికి ఐరాల జడ్పిటిసి వి సుచిత్ర కన్నయ్య నాయుడు దంపతులు పాల్గొని కార్యక్రమానికి పట్టు వస్త్రాలు సమర్పించారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పరిసర ప్రాంత ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని ద్రౌపతి ధర్మరాజుల పట్టాభిషేకాన్ని తిలకించారు.





### డంపింగ్ యార్డును

# పూర్తిస్థాయిలో శుభ్రం చేయిస్తాం

**- సుపరిపాలనలో తొలి అడుగు ఒక గొప్ప కార్యక్రమం : జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌తో కలిసి చిత్తూరు డంపింగ్ యార్డు పరిశీలన**



**చిత్తూరు - ఆంధ్రనాడు, జూలై 3:** చిత్తూరు వాసుల చిరకాల కోరిక సంతపేటలోని డంపింగ్ యార్డును పూర్తిస్థాయిలో శుభ్రం చేసి.. సుందరంగా మారుస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. గురువారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మేయర్ ఎస్ అముద, కమిషనర్ పినరసింహ ప్రసాద్‌తో కలిసి నగరంలో సంత పేటలోని చిత్తూరు నగరపాలక సంస్థ డంపింగ్ యార్డులో జరుగుతున్న బయో మైనింగ్ పనులను పరిశీలించారు. బయోమైనింగ్ జరుగుతున్న తీరుపై జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్మెంట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో చర్చించారు. అక్టోబర్ కల్లా డంపింగ్ యార్డులోని వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగిం చాలన్నారు. బయోమైనింగ్ చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపరి పాలనలో తొలి అడుగు ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం గొప్ప ఉద్దేశంతో చేపట్టడం జరిగిందన్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేసిందని. వీటన్నింటినీ వివరిస్తూ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని మరో నాలుగేళ్లు మరింత ఉత్సాహంగా ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో చేపడుతున్నట్లు చెప్పారు. డంపింగ్ యార్డులో గత 30 ఏళ్లుగా పేరుకుపోయిన సుమారు 1.20 లక్షల టన్నుల లేగసీ వేస్టును శుభ్రం చేసే పనులను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. బయో మైనింగ్ ప్రక్రియ ద్వారా వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగిస్తామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్న తీరుపై ప్రజలు ఎంతో సంతృప్తికరంగా ఉన్నారన్నారు. పింఛన్ సొమ్మును పెంచడం, మెగా డీఎస్సీ, తల్లికి వందనం వంటి పథకాలను ఇప్పటికే అమలు చేశామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్నారు. మహిళల కోసం ఎక్కువ సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏళ్లనాటి సమస్యను పరిష్కరిస్తున్న ప్రభుత్వానికి స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో నగరపాలక అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టండి

**- నారాయణరెడ్డిపల్లెలో ఆకస్మికంగా తనిఖీ**

**- రోజూ ఉదయం 6 నుంచి ఇంటింటి చెత్త సేకరణ**

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**బి కొత్తకోట-రాయచోటి ఆంధ్రనాడు, జూలై 03:**

జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఉదయం 6 గంటలకే ఇంటింటి చెత్త సేకరణ పనులు చేపట్టి పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పంచాయతీ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం సంబెపల్లి మండలంలోని నారాయణరెడ్డి పల్లి గ్రామంలో చెత్త నుండి సంపద సృష్టి తయారు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండే ఇంటింటి నుండి తడి చెత్త,పొడి చెత్తను విడి విడిగా సేకరించి చెత్త నుండి సంపద సృష్టి తయారు కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదే శించారు. పారిశుద్ధ్య తనిఖీల్లో భాగంగా నారాయణరెడ్డి పల్లి గ్రామ పంచాయతీలో ఎన్ని గృహాలు ఉన్నాయి, ఎంతమంది పారిశుద్ధ్య సిబ్బంది పనిచేస్తున్నారు, రోజూ ఎంత చెత్త వస్తుంది, సేకరించిన చెత్తను ఎక్కడ డంప్ చేస్తున్నారు, తడి చెత్త పొడి చెత్త విడివిడిగా వేరు చేస్తున్నారా లేదా,నేడు ఎంత మంది నుంచి చెత్త సేకరించారు, గృహాల నుండి చెత్తను ఏ సమయం నుండి ఏ సమయం లోపల సేకరిస్తున్నారు,ట్రై సైకిల్ ఎన్ని ఉన్నాయని, శానిటేషన్ వర్కర్లకు జీతభత్యాలు ఎప్పటివరకు ఇచ్చారు,15 వ ఆర్థిక సంఘం నిధులు ఎంత ఉన్నాయి సంబంధిత వివరాలను పంచాయతీ సెక్రటరీ రవీంద్రను కలెక్టర్ అడిగి తెలు సుకు న్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో 13 పల్లెలు వున్నా యని...ప్రతిపల్లెలో వారానికి రెండు రోజులు చెత్త సేకరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ నివేది ంచారు. పంచాయతీలో ఉన్న నలుగురు పారిశుధ్య సిబ్బందిచే ప్రతి 250 ఇండ్లకు ఒక శానిటేషన్ వర్కర్ చొప్పున ప్రతిరోజు ఆరు గంటల నుండి 10 గంటల వరకు చెత్త సేకరించడం జరుగుతుందని కలెక్టర్‌కు వివరించారు.

శానిటేషన్ వర్కర్లకు ఏప్రిల్ మాసం వరకు జీతాలు ఇవ్వడం జరిగిందని,15 ఫైనాన్స్ నిధులు పంచాయతీలో లేవని పంచాయతీ సెక్రెటరీ రవీంద్రా జిల్లా కలెక్టర్ కు నివేదించారు. అనంతరం నారాయణ రెడ్డి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పొన్నేరు వాళ్ళ పల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ గ్రామంలో చెత్త సేకరించుటకు రోజు వస్తున్నారా,లేక వారానికి ఒకసారి వస్తున్నారా అని కలెక్టర్ ప్రశ్నించగా వారానికి రెండు సార్లు వస్తారని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్‌కి తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటి పన్నులు కడుతున్నారా,నీటి వసతి, రోడ్లు,వీధి దీపాలు తదితర సమస్యల గురించి కలెక్టర్ ఆరా తీశారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామంలో చెల్లించే పన్నుల ద్వారా వచ్చే నిధుల నుండి పంచాయతీ పరిధిలోని రోడ్లు వీధి దీపాలు, కాలువలు తదితర అభివృద్ధి పనులకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకొని, విద్యుత్‌ను ఆదా చేసి తద్వారా ఆదాయాన్ని పొందాలని కలెక్టర్ తెలిపారు. అలాగే ఐవిఆర్ఎస్ కాల్స్ నందు పురోగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర, డిపిఓ రాధమ్మ,సెక్రటరీ రవీంద్ర, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోగ నిరోధకానికి కాచి చల్లార్చిన నీరే ఔషధం



**చంద్రగిరి-ఆంధ్రనాడు, జూలై 03:**

రోగ నిరోధకానికి కాచి చల్లార్చిన నీరు ఔషధం లాగా పని చేస్తుందని చంద్రగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారులు డాక్టర్ కుసుమ, డాక్టర్ శిరీష అన్నారు.రెండు రోజులకు ముందు చంద్రగిరి పట్టణం సమీపంలోని రాయ లపురంలో విష జ్వరంతో జాష్మిన్ మృతికి స్పందిస్తూ ఇందిరమ్మ కాలనీలో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు.ఇంటింట ఫీవర్ సర్వే చేశారు.సర్వేలో ఎలాంటి ఫీవర్ కేసులు కనబడలేదు. ఇంటింటి సర్వేలో భాగంగా యాంటి లార్వా ఆపరేషన్ చేయడమైనది. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం" ఫ్రైడే డ్రైడే"గా పాటించాలని చెప్పారు.వ్యాధికారకా లైన దోమల నుంచి రక్షణ పొందటానికి దోమతెరలు వాడాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి ఆహారం తీసుకోవాలని ప్రజలకు ఆరోగ్య విద్య బోధించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ వి. బాలకృష్ణ నాయక్,జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సెల్వియా, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూపకుమార్ యస్ యుఓ శివయ్య, ఎం పి హెచ్ ఈ ఓ ఈశ్వరయ్య,రామాంజనేయ రెడ్డి,యస్. వెంకటమ్మ ,వాసుదేవ, శ్యామల గంగయ్య (హెచ్ఏ మగ),ఎం ఎల్ హెచ్ పి ఎస్,ఏ ఎన్ ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

## నీటి నాణ్యత నిర్వహణ పరీక్షలు తప్పనిసరి



**పెద్దపంజాణి, ఆంధ్రనాడు, జూలై 03:** నీటి నాణ్యత నిర్వహణా పరీక్షలు తప్పనిసరి అని ఎంపీడీవో బాలాజీ అన్నారు. గురువారం మండలంలోని కోగిలేరు పంచాయతీలో ఉదయం పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటా చెత్త సేకరణ గురించి, ప్లాస్టిక్ నివారణ గురించి, పంచాయతీ ద్వారా చేపడుతున్న పారిశుధ్య నిర్వహణా కార్యక్రమాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ వివిధ గ్రామాలలో పారిశుధ్య నిర్వహణా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ప్రతిరోజూ పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను అన్ని గ్రామాలలో చేపట్టాలన్నారు. త్రాగునీటి నాణ్యతా పరీక్షలను అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శారదాదేవి, పంచాయతీ కార్యదర్శులు బాలాజీ, పద్మనాభరెడ్డి పాల్గొన్నారు.

### అనుచితంగా మాట్లాడిన

# అజయ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలి



**చంద్రగిరి–ఆంధ్రనాడు,జూలై 3:** చంద్రగిరి తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు, డిసిఎంఎస్ చైర్మన్ పల్లి నేని సుబ్ర మణ్యం నాయుడుపై అనుచితంగామాట్లాడిన మండల వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు,పనపాకం దళిత వాడకు చెందిన అజయ్ అజయ్ కుమార్ పైన కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి చంద్రగిరి మండల ఎస్సీ సెల్ నాయకులు సీఐ సుబ్బరామిరెడ్డికి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సౌమ్యుడు అయిన సుబ్రమణ్యం నాయుడికి ఆదరణ పెరిగిపోతూ ఉన్నందున కొందరు వైసీపీ నాయకులు అజయ్ కుమార్‌తో ఆ భూత కల్పనలు మాట్లాడించారని మండి పడ్డారు. దేవాలయం వద్ద దళితులకు మధ్య ఏర్పడిన ఘర్షణలను సుబ్రమణ్యం నాయుడుతో ముడి పెట్టడం సరికాదన్నారు.అజయ్ కుమార్ ఆలయానికి సంబంధించిన డబ్బులను తన వద్ద ఉంచుకొని దానిని ఇవ్వకుండా ఎగర కొట్టడానికి ఎలాంటి నిరాధారమైన దురుసు మాటలకు వడిగట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సాటి ఎస్సీలమైన తాము ఈ విషయం పైన చింతిస్తున్నామని వెంటనే అజయ్ కుమార్ పైన తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనలను సృష్టించి మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలన్న ప్రణాళికలతో ఉన్న వైసిపి వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

సిఐ కి ఫిర్యాదు చేసిన వారిలో జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి, శ్రీనివాస మంగాపురం మాజీ సర్పంచ్ బాల సుబ్రమణ్యం, చంద్రగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పి రామారావు, మండల టిడిపి ఎస్సీ సెల్ నాయకులు విసిరిపాటి శంకర్,గ్రామ కమిటీ అధ్యక్షులు మండీ రావు, మాజీ సర్పంచ్ మనోహర్,చంద్రగిరి టిడిపి నాయకులు కత్తి నాగార్జున, సురేష్ , అంకాలయ్య,పనపాకం మాజీ ఎంపీటీసీ గురవయ్య,మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండు సుబ్రమణ్యం తదితరులు వున్నారు.

## రేణిగుంటలో టీడీపీ ప్రచారం



**రేణిగుంట –ఆంధ్రనాడు ,జూలై 3:** మండల కేంద్రమైన రేణిగుంటలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గురువారం ఇంటింట ప్రచారం నిర్వహించారు.అధిష్ఠానం ఇచ్చిన పిలుపు మేరకు సుపరిపాలనలో తొలి అడుగు పేరిట జిల్లావ్యాప్తంగా ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ప్రారంభించిన జిల్లా నేతలు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం వేణుగోపాలపురంలో ఇంటింటి ప్రచారం చేపట్టిన తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా ,తెదేపా నాయకులు కి ఆత్మీయ స్వాగతం పలికిన గ్రామస్థులు. ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంగా ప్రభుత్వం చేసిన మంచిని వివరించిన తెలుగుదేశం నాయకులు.గడచిన ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ ఇప్పటికే సామాజిక పెన్షన్లను ఏకకాలంలో పెంచిన ఘనత టిడిపి కే అన్నారు. ఇటీవల తల్లికి వందనం పథకాన్ని ప్రారంభించి ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే వారికి డబ్బును జమ చేసిన ఘనత తెలుగుదేశంకు చెందుతుంది అన్నారు . ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించనున్నారని, మరమ్మతులు, అభివృద్ధి.. గోకులం షెడ్ల నిర్మాణం మామిడి రైతులకు సబ్సిడీ.. సీసీ రోడ్ల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు చేపడుతు న్నారన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, క్లస్టర్ ఇంచార్జ్ పుష్పనాదం, రమణ, కొరియర్ రవి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలంరెడ్డి దినేష్‌రెడ్డికి కలిసిన శ్రీరామ్ చినబాబు

**బి.కొత్తకోట –ఆంధ్రనాడు, జూలై 03:**
తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు గురువారం ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పర్యటించారు.ఈ నేపథ్యంలో మదనపల్లి పట్టణానికి చెందిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, రాజంపేట పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు,రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి ,బీజేపీ యువనాయకులు శ్రీకాంత్ తదితరులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా హార్సిలీహిల్స్ ప్రాముఖ్యతను దినేష్ రెడ్డికి శ్రీరామ్ చినబాబు వివరించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధతీసుక ుంటున్నారన్నారు. కాలుష్యాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం దినేష్ రెడ్డి మాట్లాడుతూ హార్సిలీహిల్స్ అందాలు తనను ఎంతగానో ఆకట్టుకు న్నాయన్నారు. ఇక్కడ వివిధ రకాల మొక్కలు,చెట్లు పర్యాటకులను ఆకర్షిస్తు న్నాయన్నారు. ఈ పర్యాటక కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో పర్యావరణాన్ని పెంపొందించి, హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ వెల్లడించారు.






## లోక్ సభ స్పీకర్, హర్యానా ముఖ్యమంత్రిలకు సన్మానం

**తిరుపతి ప్రెస్ క్లబ్ –ఆంధ్రనాడు, జూలై 3:** నేషనల్ లెవెల్ కాన్ఫరెన్స్ ఆఫ్ రిప్రెసెంటేటివ్స్ ఆఫ్ అర్బన్ లోకల్ బాడీస్ హర్యానాలోని గురుగ్రాం లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన హానరబుల్ లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా ముఖ్యమంత్రి నయం సింగ్ తిరుపతి నగరపాలక డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ వీరిని దుశ్శాలువాతో సత్కరించి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది, వారు కూడా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాతకం వెంకటేష్, ఆంధ్రప్రదేశ్ మేయర్లు, డిప్యూటీ మేయర్లు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ చీఫ్‌కు సన్మానం



**రేణిగుంట– ఆంధ్రనాడు, జూలై 2:** సౌత్ సెంట్రల్ రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్ధార్థ కట్టి కు ఏ ఐ ఆర్ ఆర్ ఎఫ్ జోనల్ సెక్రటరీ యుగంధర్ ఆధ్వర్యంలో రేణిగుంట అసోసియేషన్ నాయకుడు ఆర్ఎం విజయ్ కుమార్ సన్మానించారు. సాలువా కప్పి, తిరుమల శ్రీవారి ప్రసాదాలనుఅందజేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆరం విజయకుమార్ కోరారు. వెంటనే స్పందించి, సిజి అపాయింట్మెంట్ సెకండరీ ఫ్యామిలీ పెన్షషన్స్, కేసులను, పరిష్కారము కానిది, తమ దృష్టికి తీసుకొని రావలెనని, యుగంధర్ మూలంగా పంపాలని ఆయన అన్నారు.

## సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం



**ఏర్పేడు –ఆంధ్రనాడు, జులై 3:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని సరస్వతి కండ్రిగ గ్రామంలో గ్రామ నాయకులు పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ఈ సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సంక్షేమ అభివృద్ధి జరిగిందో కరపత్రం రూపంలో అందజేస్తూ ప్రజలకు వివరిస్తూ చైతన్యపరిచి గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షుడు పేరం నాగరాజునాయుడు, రెడ్డి వారి గురువారెడ్డి, ధనంజయ నాయుడు, పున్నారావు తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి : యూటీఎఫ్

**చౌడేపల్లి–ఆంధ్రనాడు,జూలై03:** మండల పరిధిలో బదిలీలు పొందిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులకు వినతి పత్రాన్ని అందించారు.మండల పరిధిలో బదిలీలు పొందిన ఉపాధ్యాయులకు పూర్తి నెల(జూన్) జీతం పెట్టాలన్నారు.మూడు నెలలకు ఒకసారి కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు.అదే విధంగా 2024 /25 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల ఐటీ షెడ్యూలను అందజే యాలన్నారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఎల్పిసి ఎస్సార్లు అందజేయాలన్నారు. డిఎస్సీ 2008 ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్లకు సంబంధించి అదేవిధంగా ఎస్ఆర్లు అప్డేట్ చేయడం గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వీటితోపాటు ఏకోపాధ్యాయ పాఠశాలల ఉపాధ్యాయుల సెలవు పై వెళ్ళినప్పుడు డిప్యూటేషన్ గురించి పరిష్కరించాలని, యూత్ మండల అధ్యక్షుడు సహదేవ,సంఘ నాయకులు, ఎంఈఓ కేశవరెడ్డి, తిరుమలమ్మలకు వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కిరాత వైష్ణవిగా అమ్మవారు



**చౌడేపల్లి–ఆంధ్రనాడు,జూలై03:** చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో వారాహి నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజున అమ్మవారు శ్రీ కిరాత వైష్ణవిగా దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శిం చుకున్న వారికి ప్రయోగ బాధలు మరియు దుష్ట గ్రహ పీడ నిర్మూలన కలుగును,అలాగే ఆలయంలో ఉన్న నాగ భైరవ స్వామికి అష్టమి సందర్భంగా విశేష పూజలు జరిగాయి. ఉదయాన్నే ఆలయ అర్చకురాలు శ్రావణి, పంచామృత అభిషేకం చేశారు. చుట్టు పక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయదారులుగా బిల్లేరుకు చెందిన భార్గవిగా వ్యవహరించారు.

## అభివృద్ధి సంక్షేమం చంద్రన్నకే సాధ్యం



**చౌడేపల్లి–ఆంధ్రనాడు,జూలై03:** రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సాధ్యమని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎం లక్ష్మణ రాజు (పతి రాజు) యువనేత ఎం ప్రదీప్ రాజులు అన్నారు.గురువారం మండలంలోని శెట్టిపేట పంచాయతీ గ్రామాల్లో కూటమి ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమం గురించి వివరించారు.ప్రభుత్వం చేసిన పనులు చేపట్టబోయే కార్యక్రమాలను గురించి ప్రజలకు తెలిపారు.అదే విధంగా ఎలగంగనపల్లి వద్దగల యానాదుల ఇళ్లను పరిశీలించి నిర్మాణాలను త్వరితన చేపట్టాలని అధికారులకు సూచించారు.కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల వ్యక్తి అని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్తారని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు పగడాల హరి రాయల్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్తీక్ రాయల్, విద్యాసాగర్ నాయుడు,గణేష్,వినోద్ కుమార్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, నారాయణరాజు, నాగరాజు రెడ్డి, కాటిపేరు కుమార్ రెడ్డి, కడియాల మనోహర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంట కాలువ ఆక్రమణ



**నాగలాపురం – ఆంధ్రనాడు, జూలై 03:** నాగలాపురం మండలం రాజులకండ్రిగ పంచాయతీలో సద్దికుటిమడుగు చెరువు నుంచి ఎస్.ఎస్.పురం పంచాయతీ నక్కల చెరువుకు పోతున్న వరవ కాలువను ఆక్రమించుకున్న చెన్నై కు చెందిన రైతు. కాలువను ఆక్రమించుకొని రోడ్ ప్రక్కన కాలువను తీసివేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రైతు తను హద్దు ప్రకారం కాకతంతుండా ఆర్ అండ్ బి రోడ్డు పక్కన కాలువ తీసివేయడం, దీనివల్ల వర్షాకాలంలో రైతులు చాలా ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందని, వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, పంట పొలాలపై వరదపు నీరు వరదనీరు మారుతుందని, కావున నీటిపారుదల శాఖ అధికారులు వీటిపై చర్యలు తీసుకొని గతంలో ఉన్న విధంగానే గ్రామాలకు నీటిపారుదల ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం



**తొట్టంబేడు - ఆంధ్రనాడు, జూలై 03:** టీడీపీ తోనే అభివృద్ధి సాధ్యమని మండల టిడిపి అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజా నాయుడు తెలిపారు. మండల కేంద్రమైన తొట్టంబేడులో గురువారం నిర్వహించిన "సుపరిపాలనలో తొలిఅడుగు" డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మ్యూనిరాజా నాయుడు మాట్లాడుతూ ప్రజలకు మంచి పాలనను పారదర్శకంగా నేరుగా చేర్చేందుకు ఈ కార్యక్రమం ఒక విశేషమైన ప్రయత్నంగా నిలిచిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి, నియోజకవర్గాభివృద్దికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేస్తున్న కృషి ఎనలేనిమన్నారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యేకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మండలంలో సుపరిపాలన అందించడానికి ఎమ్మెల్యేతో పాటు తాను సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్ నాయుడు, చంద్రారెడ్డి, కృష్ణమూర్తి, కమలాకర్, జయచంద్ర నాయుడు, స్థానిక టిడిపి నాయకులు మణి, భాస్కర్, వెంకటేశ్వర్లు పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్యను దర్శించుకున్న నటుడు బాలాజీ



**శ్రీకాళహస్తి - ఆంధ్రనాడు, జూలై 03:** దక్షిణ కైలాసంగా విరాజిల్లుతున్న జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని గురువారం సినీ, సీరియల్ నటుడు బాలాజి కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికి రాహు-కేతు పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురు దక్షిణామూర్తి సన్నిధానంలో వేద పండితుల ఆశీర్వచనంతో పాటు స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు మరియు చిత్రపటాలు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగ కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, పేటుపాకం ఆర్ముగం, ఆలయ పిఆర్ఓ ముని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సంస్థాగత ఎన్నికల్లో సత్తా చాటాలి

**- కన్నెమడుగులో పర్యటించిన టీడీపీ రాష్ట్ర నాయకులు దినేష్ రెడ్డి**

**- ఘనంగా సన్మానించిన టీడీపీ నాయకులు**



**తంబళ్లపల్లి - ఆంధ్రనాడు, జూలై 03:** రానున్న సంస్థాగత ఎన్నికల్లో తంబళ్లపల్లిలో టీడీపీ సత్తా చాటాలని రాష్ట్ర ఎన్విరామెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దినేష్ రెడ్డి సూచించారు. బుధవారం రాత్రి ఆయన నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల పరిశీలకులు సోమశేఖర్, మండల పరిశీలకులు రెడ్డెప్ప రెడ్డితో కలసి కన్నెమడుగులో పర్యటించారు. టీడీపీ గ్రామాధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి టీడీపీ కార్యకర్త ఐకమత్యంతో పనిచేసి రాబోయే సంస్థాగత ఎన్నికల్లో టీడీపీ జెండా రెపరెపలాడించాలన్నారు. అదే విదంగా ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం దినేష్ రెడ్డి, పరిశీలకులను గ్రామాధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు, టీడీపీ మండల బీసీ నాయకులు పురుషోత్తం, గ్రామ ఉపాధ్యక్షులు భూమిరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ బాలరాజు, సోము, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మన్యం పోరాట గాథలపై విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు



**తిరుపతి ప్రెస్ క్లబ్ - ఆంధ్రనాడు, జూలై 03:** అల్లూరి జయంతిని పురస్కరించుకొని తిరుపతిలో వివిధ హైస్కూళ్ళలో జరిగిన ప్రతిభా పరీక్షల్లో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. అల్లూరి జీవితం, స్వాతంత్రోద్యమంలో వారి పాత్ర, మన్యం పోరాట గాథలు తదితర అంశాలపై ప్రశ్నపత్రాన్ని రూపొందించి విద్యార్థుల్లో అల్లూరి పోరాటస్ఫూర్తిని తెలియచేయడం జరిగింది. వేమన విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో భారతీయ విద్యాభవన్, పూలే గురుకుల పాఠశాల, ఎస్ జి ఎస్ హై స్కూల్, ఓరియంటల్ స్కూల్, అలాగే రేణిగుంటలోని ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్, బాలికల ఉన్నత పాఠశాలల్లో వందలాది మంది విద్యార్థిని, విద్యార్థులు ఇందులో పాల్గొని పరీక్షలు వ్రాసారు. ఇందులో వేమన విజ్ఞానకేంద్రం ప్రతినిదులు పంచముఖేశ్వర రావు, నెల్లూరు మునిలక్ష్మి, నడ్డినారాయణ, బాలాజి చౌదరి, మల్లారపు నాగార్జున, ఒ.ప్రమోద్, ఒ.వెంకటరమణ, కుప్పుస్వామి ఆయా పాటశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇందులో విజేతలైన వారికి జరిగే అల్లూరి 128 వ జయంతి సభల్లో బహుమతి ప్రధానోత్సవం ఉంటుంది.

# అభివృద్ధికి టీడీపీ బ్రాండ్ టీడీపీకి కార్యకర్తలే బ్రాండ్

**- ప్రజలకు దగ్గరగా ఉన్న వారే నాకు దగ్గరగా ఉంటారు**

**- కుప్పం కార్యకర్తల సమావేశంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు**





**శాంతిపురం - ఆంధ్రనాడు, జూలై 03:** అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే.. టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే. నేతలు అటూ ఇటూ మారతారు కానీ కార్యకర్తలే శాశ్వతంగా ఉంటారు. ఇకపై ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో కార్యకర్తలు భాగస్వాములు కావాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేటశారు. కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటి ప్రచారం కార్యక్రమ నిర్వహణపై చంద్రబాబు కేడర్ కు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ " పొలిటికల్ గవర్నెన్స్ చేపడుతున్నాం. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మీరు అంతా పాలుపంచుకోవాలి, నేను ప్రభుత్వ పనితో సమానంగా పార్టీ కోసం పని చేస్తున్నాను. పనులు చేయడం ఎంత ముఖ్యమో.. చేసిన పనిని చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం. నేను మొదటి సారి కుప్పానికి వచ్చినప్పటి కంటే ఇప్పుడు ఎంతో మార్పు వచ్చింది. సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచార కార్యక్రమం మొదలు పెట్టాం. ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు.. దాన్ని ప్రజలకూ తెలియ చెప్పాల్సిన బాధ్యతా ఉంది. గత పాలకులు అరాచకాలు చేసి 11కు పడిపోయారు. బాబు ష్యూరిటీ. భవిష్యత్ కు గ్యారెంటీ అని చెప్పాం. హామీలిచ్చిన విధంగా పని చేస్తున్నామని ప్రజలకు చెప్పాలి. కార్యకర్తలు ఇంటింటి వెళ్లి ప్రచారం చేసేటప్పుడు ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దండి. గత ప్రభుత్వం పెన్షన్లల్లో కోత పెట్టింది. మనం అర్హులందరికీ పెన్షన్లు ఇస్తున్నాం. డబుల్ సంక్షేమం చేస్తున్నాం.. ఫలితం కూడా డబుల్ గానే ఉండాలనే లక్ష్యంతో కేడర్ పని చేయాలి. కుప్పంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే, అవి కూడా ఏసీ బస్సులే ఉండేలా చేస్తాం. కుప్పంలో 100 శాతం సోలార్ రూఫ్ టాప్ చేయించాలి. కుప్పానికి ఎయిర్ పోర్టు రాబోతోంది. అభివృద్ధిని అడ్డుకోవద్దు. కుప్పం అభివృద్ధికి ప్రజల సహకారం కూడా కావాలి. మల్లప్ప కొండ, నన్యాల్ వంటి వాటిని టూరిజం స్పాట్లుగా అభివృద్ధి చేస్తున్నాం. హంద్రీ-నీవా నీళ్లు వస్తున్నాయి. భవిష్యత్తులో కుప్పంలో కరవు అనేదే లేకుండా చేస్తాం. ప్రజలకు మంచి జరిగితే టీడీపీ కార్యకర్తే గుర్తుకు రావాలి." అని చంద్రబాబు చెప్పారు.

**టీడీపీ కార్యకర్తకి మంచి పేరు శాశ్వతం కావాలి :** ప్రజలకు దగ్గరైన వారు నాకు దగ్గరగా ఉంటారు. ప్రజల్లో చెడ్డ పేరుంటే నమస్కారం పెట్టి పక్కన పెట్టేస్తాను. కుప్పంలోనే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే ఫార్ములా. టీడీపీ కుటుంబ సభ్యులకు సమాజంలో శాశ్వతంగా మంచి పేరు ఉండాలి. పార్టీ కోసం పని చేసిన వారికి.. గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డ వారికి ప్రయార్టీ ఇవ్వాలి. టీడీపీది పెద్ద సైన్యం. ఎవరి పరిధిలో వారు చేస్తే అద్భుతాలు సాధించగలం. రాబోయే నెల రోజుల్లో 100 శాతం ఇంటింటికి ప్రచారం చేయాలి. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ 5-6 శాతం పెరగాలి. లీడర్ షిప్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడతాం." అని టీడీపీ అధినేత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సమగ్ర సాంస్కృతిక విధానం తీసుకురావాలి

**- ఏపీ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య**




**తిరుపతి ప్రెస్ క్లబ్ - ఆంధ్రనాడు, జూలై 03:** మనిషి జీవన విధానం ఆలోచనలు, ఆచారాలు, అలవాట్లు, కట్టుబాట్లు, మతం, సాంప్రదాయాలు, కళా సాహిత్యాలు, స్వరూపమే సంస్కృతి అని దీనిని చాటి చెప్పేందుకు సమగ్ర సాంస్కృతిక పాలసీని ప్రభుత్వం ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య విజ్ఞప్తి చేశారు. గురువారం తిరుపతి లో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా సమితి ఆధ్వర్యంలో రెండో రోజు పాటల శిక్షణ తరగతులు సందర్భంగా జిల్లా కార్యదర్శి జె నాగరాజు అధ్యక్షత న ముగింపు సభ జరిగింది. ఈ సభ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ 1943 లో ముంబాయి నగరంలో ఆవిర్భవించిన ఇప్టా నాటి నుంచి నేటి వరకు కళ కళ కోసం కాదు ప్రజల కోసం అనే నినాదంతో సమాజాన్ని సరైన మార్గం లో నడిపించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రజల కష్టాల నుంచి పుట్టినవే ప్రజా కళలని ఆ కళల ద్వారా ప్రజల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కూడా సంస్కృతిలో భాగమే నన్నారు. సమాజం లోని అభ్యుదయ భావాలు కలిగిన వారంతా కమ్యూనిస్టు భావాలు కలిగిన వారేనని అన్నారు. రాష్ట్రంలో అనేక కళా సంస్థలు ఉన్నాయని ఆ కళాకారులకు తగిన ప్రాధాన్యత లేకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర అధ్యకులు చంద్ర నాయక్ మాట్లాడుతూ పాట పదునైన ఆయుధమని ఆ పాట ను ఆగస్టు లో ఒంగోలు జరుగుతున్న సిపిఐ రాష్ట్ర మహాసభలలో పాడాలని దేశంలో జరుగుతున్న దోపిడీ అవినీతి అరాచకాలకు వ్యతిరేకంగా సమాజాన్ని మార్పు కోసం పాటే ప్రధానమని తెలియజేశారు. గ్రామ గ్రామాన ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి విస్తరణకు జిల్లా కమిటీ పూర్తిస్థాయిలో పనిచేయాలని సూచించారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ ప్రజానాట్యమండలి కళాకారులు ప్రజా ఉద్యమాలకు ముందుంటారని పాట లేని ఉద్యమం ఎక్కడా చూడలేమని అన్నారు. అలాంటి ప్రజానాట్యమండలి కళాకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత అన్ని ప్రజాసంఘాలపై ఉంటుందని ఈ కళాశాల బతికించుకోవడానికి మేము కూడా సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా ఇన్చార్జి ఎస్ గుర్రప్ప మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో రెండు రోజులపాటు శిక్షణ శిబిరంలో పాల్గొని మంచి పాటలు నేర్చుకున్న కళాకారులు అందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చారులత జిల్లా కళాకారులు హరిబాబు దప్పుసూరి నాగభూషణం ప్రజా చైతన్య జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నారాయణదాసు, ముకుంద పాల్గొన్నారు.

## కూటమి పాలనా రథానికి

# సంక్షేమం, అభివృద్ధి రెండు చక్రాలు

**- జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ఎన్ చిన్నబాబు**



**రామచంద్రాపురం - ఆంధ్రనాడు, జూలై 3:** రాష్ట్రంలో కూటమి పాలనా రథానికి సంక్షేమం,అభివృద్ధి రెండు చక్రాల వంటివని చిత్తూరు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి చినబాబు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం ప్రకారం రామచంద్రాపురం మండలంలోని కమ్మపల్లి పంచాయతీ నందు గురువారం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి సఖల చర్యలు చేపడుతున్నదన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పేదలు, కార్మికులకు పట్టెడన్నం పెట్టడానికి ప్రభుత్వం 203 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని మరిచి అవినీతి, ఇసుక, మట్టి, లిక్కర్ స్కాములకు పాల్పడి ప్రజాధనాన్ని దోచుకున్నదని విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం స్థానిక స్వపరిపాలనకు వెన్నుముక లాంటి పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి గ్రామాలను అభివృద్ధికి దూరం చేసిందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 1000 కోట్లతో గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వం హయాంలోని పల్లె పండుగ సందర్భంగా గ్రామాలలో సిసి రోడ్లు, మురికినీటి కాలువలు, ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడంతో దీని స్థితిలో వుండిన భవన నిర్మాణరంగం తిరిగి అభివృద్ధి పథంలో నడుస్తూ కూలీలకు, మేస్త్రీలకు, కాంట్రాక్టర్లకు పనులు కల్పించి భృతుని కల్పిస్తున్నదన్నారు. పలు కంపెనీలను పరిశ్రమలను తీసుకొని వచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తిరుమలరెడ్డి, సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, కొట్టే నరసింహారెడ్డి, కోరా హరిప్రసాద్, రావిళ్ళ గిరిబాబు, సురేష్ నాయుడు, సివెంకట ప్రసాద్, మధుసూదన్ రెడ్డి, నీలకంఠ చౌదరి, మురళి నాయుడు, రామిరెడ్డి, సురేంద్ర నాయుడు, కొట్ట ధనంజయ రెడ్డి, సి.రవి, బాల, ప్రసాద్, మధు నాయుడు, బాలకృష్ణ మణి నాయుడు, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగుని జయప్రదం చేయండి

**- టీడీపీ ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి, దినేష్‌రెడ్డిలను సన్మానించిన టీడీపీ నేతలు**



**తంబళ్లపల్లి - ఆంధ్రనాడు, జూలై 03:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని తంబళ్లపల్లి మండలంలో ప్రతి ఇంటికి తీసుకుని వెళ్లి విజయవంతం చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి టీడీపీ నాయకులకు సూచించారు. గురువారం టీడీపీ రాజంపేట పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు దేరంగుల చంద్ర ఆధ్వర్యంలో పలువురు టీడీపీ నాయకులు ములకల చెరువు పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఎన్విరామెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దినేష్ రెడ్డి, టీడీపీ ఇంచార్జ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతి ఇంటికి ప్రజలకు వివరించాలని టీడీపీ నాయకులకు ఇంచార్జ్ సూచించారు. కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటు బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్, వార్డు సభ్యులు జగదీష్, నాయకులు జయరాం రెడ్డి, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్‌కు తగ్గ పంటలు వేయండి

**-మామిడి కొనుగోలు చేసి రైతును ఆదుకోవాలని పల్ప్ పరిశ్రమలకు ఆదేశం**
**-ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులు, పల్ప్ పరిశ్రమలతో ముఖ్యమంత్రి సమావేశం**





**శాంతిపురం -ఆంధ్రనాడు, జూలై 3:** మామిడి రైతులు పల్ప్ పరిశ్రమ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.గురువారం కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం,కడపల్లిలోని తన నివాసంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులు, పల్ప్ పరిశ్రమల ప్రతినిధులు, ప్రాసెసింగ్ యూనిట్లతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. రైతుల నుంచి తక్షణం మామిడి కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని ప్రాసెసింగ్ , పల్ప్ పరిశ్రమలను సీఎం ఆదేశించారు. అదే సమయంలో పల్ప్ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. మామిడి రైతులకు భవిష్యత్తులోనూ ఎలాంటి సమస్యా లేకుండా ప్రభుత్వం వైపు నుంచి కార్యాచరణ చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. మరోవైపు ఆర్డర్లు లేవని, నిల్వ చేసుకోడానికి స్థలం లేదని పల్ప్ పరిశ్రమలు మామిడిని కొనుగోలు చేయటం లేదని రైతులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని చోట్ల అన్ లోడింగ్ కోసమే 3-4 రోజుల సమయం పడుతోందని ముఖ్యమంత్రికి విన్నవించారు. దీనిపై స్పందించిన సీఎం తక్షణం ఉత్పత్తిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రల ప్రతినిధులకు సూచించారు. మరోవైపు పాకిస్తాన్ , ఆఫ్రికన్ దేశాల్లో దిగుమతి సుంకాలు లేవని , యూరోపియన్ దేశాల్లో దిగుమతి సుంకాలు ఎక్కువగా ఉన్నాయని మ్యాంగో పల్ప్ పరిశ్రమలు, ఎగుమతిదారులు సీఎం కు తెలియచేశారు. సుంకాలు తగ్గించేలా ఆయా దేశాలను ఒప్పించేందుకు కేంద్రంతో మాట్లాడాలని కోరారు. అలాగే మ్యాంగో పల్ప్ పై విధిస్తున్న జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించేలా మాట్లాడాలని సీఎంకు విన్నవించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి జీఎస్టీ తగ్గింపు పై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశామని.. మరోమారు దీనిపై మాట్లాడతానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎకరాకు 6-12 టన్నుల మేర మామిడి ఉత్పత్తి వచ్చిందని రైతులకు మంచి ధర రావాలని అలాగే ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమకు వయబిలిటీ రావాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. మద్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్ధులకు మూడు రోజుల పాటు మ్యాంగో జ్యూస్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని పరిశ్రమల ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అయితే విద్యార్ధులకు మధ్యాహ్న భోజనంలో పోషకాహారంగా గుడ్డును అందిస్తున్నామని సీఎం తెలిపారు. ఈ అంశంపై అధ్యయనం చేసి తదుపరి ఆలోచన చేస్తామని స్పష్టం చేశారు.

**అంతర్జాతీయ ప్రమాణాలతో మామిడి పండించండి**

మామిడి పంటలో ఎరువులు పురుగుమందులు వాడకుండా అత్యుత్తమ విధానాలను అనుసరించాలని సీఎం చంద్రబాబు రైతులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అంతా నేచురల్ ఫార్మింగ్ దిశగా అడుగులేస్తోందని.. మ్యాంగో రైతులు క్రమ శిక్షణతో ఎరువులు , పురుగుమందుల వాడకం తగ్గించాల న్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా టెస్టింగ్ , ట్రేసింగ్, సర్టిఫికేషన్ వచ్చిందని .. మన ఉత్పత్తులు అమ్ముడు పోవాలంటే ప్రపంచ ప్రమాణాలు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ పరిశ్రమలు వారి సామర్ధ్యానికి తగినట్టుగా రైతుల నుంచి మామిడి కొనుగోలు చేయాలని.. అప్పుడే రైతుకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఎలాంటి వెయిటింగ్ లేకుండా మామిడి రైతులకు రూ.8 ధర చెల్లించి కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. కొందరు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని వారి మాయలో పడొద్దని సీఎం రైతులకు హితవు పలికారు.జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఈ సమావేశంలో 33 మంది మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు, రైతులు పాల్గొన్నారు. చిత్తూరు జిల్లాలో 30 మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు పని చేస్తున్నాయని, వారి కంబైన్డ్ కెపాసిటీ 7,000 మెట్రిక్ టన్నులు కాగా 6,500 మెట్రిక్ టన్నులు సేకరించడం జరుగుతోందన్నారు. ఇప్పటి వరకూ 1.12 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోలు చేయడం జరిగిందని, ఇంకా 1.70 లక్షల మెట్రిక్ టన్నుల వరకూ ఉత్పత్తి రావాల్సి ఉందని సీఎంకు వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ మరియుఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,చిత్తూరు ఎం పి డా. దగ్గుమళ్ళ ప్రసాద్,రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ శ్రీనివాసులు రెడ్డి, జెసి జి.విద్యాధరి,కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, చిత్తూరు,పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, మురళీమోహన్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం , హార్టికల్చర్ డీడీ మధుసూదన్ రెడ్డి, మామిడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉప్మాలో జెర్రి.. ముగ్గురు విద్యార్థినులకు అస్వస్థత



**శ్రీకాళహస్తి - ఆంధ్రనాడు, జూలై 03:** శ్రీకాళహస్తి పట్టణంలోని బీసీ బాలుర హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ ఘటన మరవక ముందే మరో ఘటన చోటు చేసుకుంది. అల్పాహారంలో జెర్రి పడ్డ ఉప్మా తిని ముగ్గురు విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటన గురువారం పట్నంలోని బీసీ మహిళా హాస్టల్ లో చోటు చేసుకుంది. వివరాల్లకు పోతే.. స్థానిక బీసీ మహిళా వసతి గృహంలో సుమారు 65 మంది ఇంటర్, డిగ్రీ, పీజీ చదివే మహిళా విద్యార్థినులు ఉన్నారు. గురువారం అల్పాహారంలో భాగంగా వీరికి ఉప్మా వడ్డించారు. అయితే ఇంటర్ చదువుతున్న ముగ్గురు విద్యార్థినీల్లో ఒకరికి జెర్రీ తో కూడిన ఉప్మా వచ్చింది. దీంతో విద్యార్థినిలు ఒక్కసారిగా కేకలు వేయడంతో తోటి విద్యార్థులు కూడా విషయం తెలుసుకొని ఉప్మాను పారబోశారు. ఈ క్రమంలో మరో ప్రత్యామ్నాయ ఆహారం అందించకపోవడంతో అర్ధాకలితో వెళ్లిన ఇంటర్ విద్యార్థినిలు ప్రార్ధన సమయంలో అస్వస్థకు గురై కింద పడిపోయారు. దీంతో వారిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం వారి పరిస్థితి బాగానే ఉంది. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి విద్యార్థినులను పరామర్శించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అస్వస్థతకు గురైన విద్యార్థినులను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. గోరుముద్ద పాయే.. జెర్రి ముద్ద వచ్చే అంటూ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే హాస్టల్లో ఫుడ్ పాయిజన్ సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పర్యవేక్షణా లోపమే సీపీఎం:** అధికారుల పర్యవేక్షణా లోపం కారణంగానే ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య విమర్శించారు. గురువారం ఉదయం జెర్రి పడిన ఉప్మా తిని అస్వస్థకు గురై స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీసీ ఉమెన్స్ హాస్టల్ ఇంటర్ విద్యార్థినులను సీపీఎం నేతలు పరామర్శించారు. జరిగిన సంఘటనపై ఆరా తీశారు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెనూని మార్చిందే కానీ, అధికారుల తీరును కాదని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనాన్ని రోజుకో అధికారి తనిఖీ చేయాల్సి ఉన్నా, ఆ దిశగా ఎవరూ అడుగులు వేయడం లేదని మండిపడ్డారు. పది రోజుల కిందట బీసీ బాలుర హాస్టల్లో విషాహారం తిని 16 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారనీ, నాలుగు రోజుల కిందట జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఉడకని వెజిటబుల్ బిర్యానీ తినలేక విద్యార్థులు అర్ధాకలితో అలమటించిన సంఘటనలు చేసుకున్నాయని గుర్తు చేశారు. ఆ రెండింటిని మరువకనే మరో బీసీ హాస్టల్లో జెర్రీ పడిన ఉప్మాను విద్యార్థినులకు అందజేయడం దురదృష్టకర మన్నారు. ఇదంతా ఉన్నతాధికారుల పర్యవేక్షణా లోపం కారణంగానే జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలోని సంక్షేమ హాస్టలన్నిటినీ దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు సుధీర్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారనీ, జరుగుతున్న సంఘటనలకు ఆయన సమాధానం చెప్పాలని నిలదీశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేసే భోజన నాణ్యత మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, వేణు, వెంకటేష్ పాల్గొన్నారు.

## జిల్లాల అభివృద్ధిపై కలెక్టర్‌కు దిశానిర్దేశం చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



**తిరుపతి కలెక్టరేట్ - ఆంధ్రనాడు, జూలై 03:** ఏపీ సచివాలయంలోని నుంచి పి 4, పాజిటివ్ పర్సెప్షన్, అన్యువల్ క్రెడిట్ లైవ్ హుడ్ యాక్షన్ ప్లాన్ అండ్ మైక్రో క్రెడిట్ ప్లాన్, ఫేషియల్ రికైసేషన్, రిలయన్స్ సిబిజి ప్రాజెక్ట్ ల్యాండ్ అక్విజేషన్ సోలార్ ప్రాజెక్ట్, మూన్సూన్ ప్రిపరేషన్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ దిశా నిర్దేశం చేశారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో మునిసిపల్ కార్పొరేషన్ లలో కమిషనర్లు అందరూ వెళ్లి మునిసిపల్ పరిధిలో పరిశీలించాలని పారిశుద్యం ప్రజలకు అవగాహనా కల్పించాలని అలాగే నగర పాలక సంస్థలలో పర్యటించి ఆకస్మిక తనిఖీలు చేయాలని ప్రభుత్వ కార్యదర్శి సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మునిసిపల్ పరిధిలోని అన్ని కార్పొరేషన్లను తనిఖీ చేస్తామని పారిశుద్యం ప్రజలకు అవగాహనా కల్పిస్తామని అలాగే నగర పాలక సంస్థలలో పర్యటించి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలా దేవి, సిపిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఎ పిడి శోభన్ బాబు, ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారి, లీడ్ బ్యాంకు మేనేజర్ రవికుమార్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు తిరుచ్చిపై ఊరేగిన శ్రీ సూర్యనారాయణ స్వామి



**తిరుపతి కలెక్టరేట్ - ఆంధ్రనాడు, జూలై 03:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అనుబంధ ఆలయంలో కొలువైన శ్రీ సూర్యనారాయణ స్వామి వారు గురువారం బంగారు తిరుచ్చి పై తిరుమాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి జన్మనక్షత్రం హస్త నక్షత్రము సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చి పై కొలువుదీర్చారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న స్వామివారు తిరుచ్చి పై కొలువుదీరి నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయప్రదానం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్‌లు రమేష్, ప్రసాద్, ఇన్స్పెక్టర్లు సుభాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కిరాత వారాహి దేవి అలంకరణలో అమ్మవారు

**- వర్చువల్‌గా అమ్మవారిని దర్శించుకున్న పదివేల మంది విదేశీయులు**



**రామచంద్రాపురం - ఆంధ్రనాడు, జూలై 3:** రామచంద్రాపురం మండలంలోని రాయల చెరువుకు ఈశాన్య సరిహద్దులో, సిద్దుల పర్వతానికి పాదపీఠంలో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో శ్రీ వారాహీ దేవి నవరాత్రుల ఉత్సవాలలో గురువారం శ్రీ కిరాత వారాహి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కుర్తాళం పీఠాధిపతులు సిద్ధేశ్వరానందభారతీ మహాస్వాముల వారి ఆశీస్సులతో, శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ రమ్యానందభారతీ స్వామిణీ వారి ఆధ్వర్యంలో వారాహి దేవి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. ఉదయం 10 గంటలకు రాష్ట్ర గ్రీన్, బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ విడవిడిగా అమ్మవారి సేవలో పాల్గొన్నారు. అర్చకుల బృందం శ్రీ వారాహి అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలు కట్టబెట్టి, బంగారు ఆభరణాలు తొడిగి, నానావిధ పరిమళ పుష్పాలతో విశేషంగా అలంకరించారు. మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, ఓం శక్తి నామ స్మరణల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. కిరాత వారాహి, చండీ హెూమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ కిరాత వారాహీ దేవికి దర్బారు సేవ నిర్వహించారు. శ్రీ వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను వర్చువల్‌గా పలు దేశాలలో పదివేల మంది విదేశీయులు అమ్మవారిని దర్శించుకున్నట్లు శ్రీ శక్తి పీఠం నిర్వాహకులు తెలిపారు. శ్రీ శక్తి పీఠం నిర్వాహకులు భక్తులందరికీ అమ్మవారి తీర్థప్రసాదాలు, పసుపు, కుంకుమ, పసుపు రాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠ కార్యనిర్వహకులు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో వివిధ తరగతులకు దరఖాస్తు ఆహ్వానం



**నాగలాపురం - ఆంధ్రనాడు, జూలై 03:** నాగలాపురం మండలం బీరకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ సంవత్సరం ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు 368 మంది విద్యార్థులు ఉన్నారని, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం బోధించడం జరుగుతుందని కావున విద్యార్థులు ప్రభుత్వం అందించే తల్లికి వందనం, మధ్యాహ్నం భోజనం, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధన జరుగుతుందని ప్రతి విద్యార్థిని ప్రత్యేక శ్రద్ధ పై విద్య బోధించడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హిమగిరి పేర్కొన్నారు.

# తెదేపా నాయకులు తుడా చైర్మన్‌కు ఫిర్యాదు



**నాగలాపురం - ఆంధ్రనాడు, జూలై 03:** తిరుపతి తుడ చైర్మన్ డాలర్.దివాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాగలాపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ నాగలాపురం నుండి వయ టి.పి.కోట మీదగా సత్యవేడు వరకు నూతన తారు రోడ్డును నిర్మించాలని, ఈ మార్గం ద్వారా శ్రీ సిటీకి వెళ్ళవలసిన సిబ్బంది చాలా అవస్థలు పడుకున్నారని, ఈ చుట్టుపక్క గ్రామాలు దాదాపుగా 30 గ్రామాల వరకు ఉన్నాయని, ప్రజల బాధలను అర్థం చేసుకొని తుడా నిధులతో రోడ్డుని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం సీనియర్ నాయకులు భాస్కర్ శెట్టి, ప్రసాద్ రాజు, యచంద్ర నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ఎండి కుమార్, జానకాపురం మాజీ సర్పంచ్ షణ్ముగం, ఎంపీటీసీ అభ్యర్థి నాగరాజు, చంద్రరాజు, నెల్సన్ మండేలా, సుబ్రహ్మణ్యం, రమేష్ పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం





**తిరుపతి-ఆంధ్రనాడు, జూలై 03:** శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణవేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవాన్ని శ్రీవారి మెట్టు సమీపంలో గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ఆలయం నుంచి ఉత్సవమూర్తుల ఊరేగింపు శ్రీవారిమెట్టు సమీపంలోని పార్వేట మండ పానికి చేరుకుంది. అక్కడ క్షేమతలిగ నివేదనచేసి పార్వేట ఉత్సవం నిర్వ హించారు. ఇందులో దుష్టశిక్షణ కోసం స్వామివారు మూడు సార్లు బల్లెంను ప్రయోగించారు. ఆస్థానం అనంతరం సాయంత్రానికి స్వామివారి ఉత్సవ మూర్తులను తిరిగి ఆలయానికి తీసుకువస్తారు.ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కళాకారులుభక్తి సంకీర్తనలు ఆలపించారు. భజన బృందాలు భజనలు, కోలాటాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈఓ శ్రీ గోపినాథ్, తదితర అధికారులు, శ్రీవారి సేవకులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



# సేవారంగం బలోపేతంతోనే తిరుపతి అభివృద్ధి

## - ఎమ్మెల్యే ఆరణి, కమిషనర్ మౌర్య



**తిరుపతి-ఆంధ్రనాడు, జూలై 03:**
సేవారంగం బలోపేతంతోనే తిరుపతి సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. తిరుపతి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కమిటీ సమావేశం గురువారం ఉదయం కార్పోరేషన్ సమావేశమందిరంలో చైర్మన్ అయిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. వికసిత్ భారత్ 2047 నాటికి నియోజకవర్గం ఏవిధంగా ఏఏ రంగాల్లో అభివృద్ధి జరుగుతుందనే అంచనాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వార్డు కార్యదర్శులు వివరించారు. 2029 నాటికి 10 మార్గదర్శకాల అమలుతో తిరుపతి అభివృద్ధిలో కీలక మైలురాయిని చేరుకోవడం సాధ్యమని కమిటీ వైస్ చైర్మన్, కన్వీనర్, కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. జీరో పావర్టీని సాధించడం కోసం పి-4 విధానాన్ని అమలు చేయడంలో మార్గదర్శకులదే కీలకమని ఆమె చెప్పారు. మార్గ దర్శకులకు తోడు బంగారు కుటుంబీకులను సమావేశానికి ఆహ్వానించారు. దీంతో నేరుగా బంగారు కుటుంబ సభ్యుల ఆవేదనను మార్గదర్శకులు విని తమ వంతు సాయం చేసేందుకు ముందుకొచ్చారు. తిరుపతి నియోజకవర్గంలో ఏడువేల మంది బంగారు కుటుంబాలను గుర్తించారు. స్వర్ణాంధ్ర 2047 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా నిలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు నిర్ణయించి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ ను తయారు చేశారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. టూరిజం అభివృద్ధితో నియోజకవర్గం అభివృద్ధి ముడిపడి ఉందని ఆయన చెప్పారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, వెడ్డింగ్ డెస్టినేషన్‌గా తిరుపతిని మరింతగా అభివృద్ధి చేయాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖపట్నం, విజయవాడలకు ధీటుగా తిరుపతిని అభివృద్ధి చేసేందుకు సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లు కట్టుబడి ఉన్నారని ఆయన చెప్పారు. తిరుపతిలో నూతన రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావడంతో పాటు త్వరలో ఇంటిగ్రేటెడ్ బస్టాండ్ నిర్మాణం పనులకు టెండర్స్ ను ప్రభుత్వం పిలవనున్నట్లు ఆయన చెప్పారు. పుణ్యక్షేత్రమే కాకుండా విద్యాకేంద్రంగా బాసిల్లుతున్న తిరుపతిలో ఐటి సెక్టార్ అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలనేది తన ఆకాంక్ష అని ఆయన తెలిపారు. రేణిగుంట - చంద్రగిరి ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ కోసం కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చినట్లు కమిషనర్ మౌర్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీసీపీ ఖాన్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, డి.ఈ లు, ఏసిపి లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సౌకర్యాల

# కల్పనలో అలసత్వం వహించొద్దు

## - కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి-ఆంధ్రనాడు, జూలై 03:**
ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనలో అలసత్వం వహించకుండా త్వరితగతిన ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కారంలో భాగంగా గురువారం ఉదయం రెండవ వార్డులోని రాజీవ్ గాంధీ కాలని, గొల్లవాని గుంట, లీలామహల్ సమీపంలోని మధురానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలను పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సి.సి.రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, తవ్వి అలాగే వదిలేసిన రోడ్లు పూడ్చాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన పిర్యాదులను ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని అన్నారు. పారిశు ధ్యం, త్రాగునీరు సరైన సమయంలో సరఫరా చేయడం వంటివి అక్కడిక్కడే పరిష్కరించాలని అన్నారు. భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, తిరిగి పిర్యాదులు రాకుండా మరమ్మత్తులు చేయాలని అన్నారు. అలాగే ప్రణాళికాబద్ధంగా పారిశుద్ధ్య పనులను మెరుగ్గా చేపట్టాలని ఆరోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి , డి.ఈ.లు రమణ, శిల్పా, సర్వేయర్ కోటేశ్వర రావు,శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

# అమరాలో వార్షిక వైద్య కార్యక్రమం



**రేణిగుంట- ఆంధ్రనాడు, జూలై 3 :**రేణిగుంట సమీపంలోని అమర హాస్పిటల్‌లో ఉద్యోగుల వార్షిక వైద్య పరీక్షల కార్యక్రమాన్ని ఎండి డాక్టర్ రమాదేవి గౌరీనేని గురువారం ప్రారంభించారు. అమర రాజా గ్రూప్ తమ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ, నివార ణాత్మక వైద్య సేవలపై నిబద్ధతను మళ్లీ నిరూపిస్తూ, ప్రతి సంవత్సరం లాగా ప్రధాన కార్యాలయం కరకంబాడిలో మీ నంబర్లు తెలుసుకోండి, మీ ఆరోగ్యాన్ని తెలుసుకోండి అనే థీమ్‌తో అమర హాస్పిటల్ సహాయంతో వార్షిక వైద్య పరీక్షల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్య క్రమాన్ని, అమరా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి గౌరీనేని, అమర్ రాజా చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. చంద్రబాబు, అమర రాజా చీఫ్ సస్టెయినబిలిటీ ఆఫీసర్, ప్రశాంత్ తివారి, సీనియర్ లీడర్‌షిప్ బృందంతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ గౌరీనేని రమాదేవి మాట్లాడుతూ అమర రాజా ఎల్లప్పుడు ఉద్యోగుల ఆరోగ్య భద్రత ను బాధ్యతగా తీసుకు ంటుంది, ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం తమ ఉద్యోగుల వార్షిక వైద్య పరీక్షలకు నిర్వహించి వారికి అవసరమైన సలహాలు సూచనలు అందించడంతో వారి ఆరోగ్య స్థితిగతులను వారికి తెలియజేయడంలో ముందు ఉంటది. ఈ కార్యక్రమంలో తమ ఉద్యోగుల సాధారణ వైద్య పరీక్షలు ద్వారా ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, తద్వారా ఉద్యోగస్తులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడానికి అవకాశం ఉంటది. అదేవిధంగా ఉద్యోగాలు కూడా మీ ఆరోగ్యం పట్ల ఎల్లప్పుడు శ్రద్ధ చూపి వ్యాయామం, ఆహార అలవాట్లు పాటిస్తూ మీ ఆరోగ్యం పట్ల బాధ్యతగా వహించి ఉండాలని, అని అన్నారు. కార్యక్రమంలో ఉద్యోగు లందరికీ సంపూర్ణ ఆరోగ్య పరిశీలనలు నిర్వహిం చబడతాయి సాధారణ మూల్యాం కనాలు, గుండె సంబంధిత ప్రమాదాల గుర్తింపు, జీవనశైలి సలహాలు మరియు అనుసరణ పరీక్షలు. ఈ ఏడాది ప్రత్యేకతగా విటాలిటీ ఇండెక్స్ అనే టూల్‌ను ప్రవేశపెట్టారు, ఇది నాలుగు ముఖ్య శారీరక ప్రమాణాల ఆధారంగా వ్యక్తుల ఆరోగ్య స్థితిని సంవత్సరానికి కోసారి అంచనా వేస్తుందని ప్రకటించారు.

## సంపాదకీయం

# నక్సల్స్ రహిత భారతం సాధ్యమేనా



రానున్న 2026 మార్చి ఆఖరినాటికి దేశంలో మావోయిస్టుల ఉనికి అనేది లేకుండా చేయటమే కేంద్ర ప్రభు త్వం లక్ష్యంగా నిర్ణయించి నట్లు కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా తెగేసి మరీ చెప్పటం పరిశీలిస్తే ఆ నిర్ణయం తిరుగు లేనట్లు తేలిపోయిందని చెప్పక తప్పదు. ఈ మేరకు వర్షాకాలంలోనూ నక్సల్ అణచివేత కూంబింగ్ చర్యలు కొనసాగుతాయని ఇటీవల ఛత్తీస్‌గడ్‌లో పర్యటించిన మంత్రి అమిత్ షా పేర్కొన్నారు కూడా కేంద్ర ప్రభుత్వం నక్సల్స్ ఉనికిని పూర్తి గా నిర్మూలించి వచ్చే 2026 మార్చి నాటి కి భారత్‌దేశాన్ని నక్సల్ రహిత భారత్‌గా తీర్చిదిద్దేందుకు ఆపరేషన్ కగార్‌ని ఆఖరి పోరాటంగా రంగంలోకి దించింది. అన్ని విధాల ఆయుధాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డ్రోన్లు, హెలికాప్టర్లు భారీగా సరఫరా చేసి భారీ సంఖ్యలో వివిధ రక్షణ బలగాలకు చెందిన ఆరితేరిన బృందాలను కేటాయించారు. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలైన తెలంగాణ, ఛత్తీస్‌గడ్, జార్ఖండ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లోని అరణ్యప్రాంతాల్లోని గుట్టలపైన దాడులు, సర్చ్ ఆపరేషన్‌లు ముమ్మరం చేయటంతో మావోయిస్టులు గుక్క తిప్పుకోలేక పోతున్నట్లు సమాచారం.

ఇప్పటికే కొందరు లొంగి పోతామని వస్తున్న వార్తలు కూడా విదితమే. ఈ ఏరివేతలో భాగంగా ఈనెల 26న ఉదయం ఛత్తీస్‌గఢ్‌లో నారాయణ్‌పూర్ జిల్లాలో భ ద్రతా సిబ్బందితో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా నక్సలైట్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మావోయిస్టు ల మాడ్ డివిజన్‌కు చెందిన పెద్ద క్యాడర్ ఉనికి గురించి పోలీసులకు సమాచారం అందడంతో అభుజ్మాద్ ప్రాంతంలో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు బస్తర్ రేంజి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పి.సుందర్‌రాజ్ వెల్లడించటం పరిశీలిస్తే నక్సల్ అణచివేతపై కేంద్ర ప్రభుత్వ కఠిన వైఖరి అర్థమవుతున్నది. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో వారిని ఏరి వేసేందుకు జనవరి 2024 నుంచి కేంద్ర హోం మంత్రిత్వశాఖ ప్రారంభించిన ఆపరేషన్ కగార్ (ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్)తో ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోను, ఏఓబీలతోపాటు ఇతర ప్రాంతాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు 400 మందికి పైగా మావోయిస్టులను కాల్చి చంపాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర సీఆర్‌పీఎఫ్, సైన్యం, కోబ్రా బెటాలియన్‌తోసహా పలు భద్రతా దళాలు పాల్గొన్నారు. ఇందులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి వారి రహస్య ప్రదేశాలు, ఆయుధాలు, ఇతర ఆయుధాల సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. గత మే 21న జరిగిన ఎన్‌కౌంటర్‌లో నారాయణపూర్ జిల్లాలో సీపీఐ(మావోయిస్ట్) ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ్ రావు అలియాస్ బసవరాజు మరణించిన వారిలో వున్నారు. నక్సలైట్ అనే పదం పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్బరి గ్రామం పే రు నుంచి ఉద్భవించింది. 1967లో ఆ గ్రామంలో రైతుల తిరుగుబాటు జరిగిం ది. ఈ ఉద్యమాన్నే 'నక్సలిజం' అన్నారు. అదే సంవత్సరం 1967లో, చారుమజుందార్, కానుసన్యాల్, జంగల్ సంతల్ నేతృ త్వంలోని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) వర్గం సిలిగురి గ్రూప్ అనే పేరుతో, చైనా కమ్యూనిస్ట్ విప్లవం మాదిరిగానే భారతదేశంలోనూ దీర్ఘకాలిక ప్ర జాయుద్ధాన్ని కొనసాగించాలని ఆ మేరకు మజుందార్ చారిత్రక 8 పత్రాలను రాసుకున్నారు. ఇదే నక్సలైట్ ఉద్యమానికి పునా దిగా మారింది. నవంబర్ 1967లో, సుశితల్ రే చౌదరి నేతృత్వంలోని ఒక బృం దం ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ కమ్యూనిస్ట్ రివల్యూషనరీస్‌ను నిర్వహించింది. మావో జెడాంగ్ ఈ ఉద్యమా నికి సైద్ధాంతిక ప్రేరణను అందించాడు. భారతీయ రైతులు, దిగువ తరగతి గిరిజనులతో కలిసి బలవంతంగా ఉన్నత వర్గా ల ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఆయన వా దించారు. మజుందార్ రచనలద్వారా వ్యా పించిన ఈ భావజాలం పట్ల చాలామంది పట్టణ ప్రముఖులూ ఆకర్షితులయ్యారు. ఈ రచనలు మావో, కార్ల్ మార్క్స్, వ్లాదిమిర్ లెనిన్ వంటి కమ్యూనిస్ట్ నాయకులు, సిద్ధాంతకర్తల అభిప్రాయాల నుంచి రాయబడ్డాయి. ఉద్యమం ప్రారంభ సంవత్సరాల్లో, ఒక ఉద్యమకారుడి నియామకం ముఖ్య లక్షణాలు నిస్వార్థత, స్వీయ త్యాగం చేసే సామర్థ్యం అని చారు మజుందార్ నమ్మాడు. అటువంటి నిర్దిష్ట వ్యక్తిత్వాన్ని ఉత్పత్తి చేయడానికి, సంస్థ విద్యార్థులు, యువతను అధికంగా నియమించుకుంది. ఈ కొత్త తిరుగుబాటుదారులలో విధేయత, విప్లవాత్మక వ్యక్తిత్వాన్ని పెంపొందించడంతోపాటు నక్సలైట్లు ఇతర కారణాల వల్ల కూడా యువతను ఎంచుకున్నారు. వీ రు ఎక్కువగా విద్యార్థులు, విద్యావంతులైన యువతను చేర్చడం అవసరం. ఎం దుకంటే వారు మావో జెడాంగ్ కమ్యూనిస్ట్ బోధనలను వ్యాప్తి చేయడంలో పా ల్గొంటారు. వారి స్థావరాన్ని విస్తరించడానికి, ఉద్యమం ఈ విద్యార్థులపై ఆధా రప డింది. కమ్యూనిస్ట్ తత్వాన్ని చదువురాని గ్రామీణ, శ్రామిక- వర్గాలకు కూడా వ్యాప్తి చేయడానికి దీనిని ఉద్దేశించారు. రైతులు, శ్రామిక వర్గాలతో తమను తాము ఏకీకృతం చేసుకోగల యువతను నియమిం చుకోవడం అవసరమని, ఈ దిగువ తరగతి వర్గాల మాదిరిగానే జీవించడం, పనిచేయడం ద్వారా ఈ నియామకాలు గ్రామాలకు, పట్టణ కేంద్రాలకు కమ్యూనిస్ట్ బోధనలను తీసుకెళ్లగలవని మజుందార్ విశ్వసించాడు. క్రాంతికారి ఆదివాసీ మహిళా సంఘటన్ అనేది 1986లో పార్టీ లోపల, పార్టీ రక్షించడానికి లక్ష్యంగా పెట్టుకున్న గిరిజన గ్రామాలలో మహిళలపై తీవ్ర అసమానతను అంగీకరించిన ఫలితంగా ఏర్పడిన అనుబంధ స్త్రీవాద సంస్థ. వారు రైతుల హక్కులతో పాటు బలవంతపు వివాహం, ద్విభార్యత్వం, హింస అనే గిరిజన సంప్రదాయానికి వ్యతిరేకంగా ప్రచారం చేశారు. అయితే, 2004లో అధికారంలోకి వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి, అప్పటి హోం మంత్రి జానారెడ్డి ద్వారా మావోయిస్టులను శాంతిచర్చలకు ఆహ్వానించగా, అంగీకరించిన కొన్ని గ్రూపులు హైదరాబాద్‌లోనే మంజీరా అతిథి గృహంలో బసచేసి ప్రభుత్వంతో సుమారు మూడుఊ నాలుగు రో జులు చర్చలు జరిపారు.

అదే మావోయిస్టులు చేసిన చారిత్రిక తప్పిదమని అంటా రు కొందరు పరిశీలకులు. ఆ సమయం లో వారిని కలిసేందుకు వచ్చిన బంధువు లు, సానుభూతిపరుల వివరాలను ప్రభు త్వం సేకరించి అణచి వేసిందని అంటారు. 2011లో చైనా ప్రభుత్వం ఉద్యమ నాయకులకు ఆశ్రయం కల్పిస్తోందని ఆరోపణలు ఉన్నాయి. పాకిస్థాన్ ఐఎస్ఐ కూ డా ఆర్థిక సహాయం అందిస్తోందని భార త పోలీసులు ప్రకటించారు. సింగపూర్‌లోని నేషనల్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేసిన నిపుణి గుప్త తన పరిశోధన ప్రకారం మావోయిస్టులు తమ ఆయుధాలను వివిధ మార్గాల ద్వారా పొందుతారని, వారు విముక్తి పొందిన మండలాలు, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా వంటి అడవుల ప్రాంతాల నుంచి పన్ను వసూలు ద్వారా తమ నిధులను పొందుతారని తెలుస్తుంది. స్థానిక రాజకీయ నాయకులు కూడా నక్సల్స్‌కు లెవీలు చెల్లిస్తారని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నారు. కొండ ప్రాంతాల కారణంగా, సరిహద్దులు తక్కువగా ఉండటం వల్ల భారతదేశానికి నేపాల్ (బహుశా అక్కడి ఎంసీసీ ప్రభుత్వం కారణంగా), బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి తెచ్చిన ఆయుధాలతోపాటు నక్సల్స్ వద్ద ఉన్న ఆయుధాలలో ఎక్కువ భాగం ప్రభుత్వ ఆయుధ శాలల నుంచి, భద్రతా దళాల నుండి దోచుకోబడుతున్నవే అని పరిశీలకుల అంచనా కొంతకాలంగా, నక్సల్స్ సాంకేతిక పరిజ్ఞానం పెంచుకుని తమ సొంత ఆయుధ తయారీ కర్మాగారాలను నెలకొల్పి ఆయుధాలు తయారు చేయడం ప్రారంభించారన్న సమాచారమూ ప్రభుత్వం వద్ద వుంది. ఏది ఏమైనా 2026 మార్చి ఆఖరినాటికి దేశంలో మావోయిస్ట్ ఉనికే ఉండకుండా చేసి, నక్సల్ రహిత భారత్‌గా మార్పు చేసేందుకు తమ సంపూర్ణ సామర్థ్యం కలిగిన భద్రతాదళాలు ఆఖరికి వర్షాకాలంలోకూడా సెర్చ్ ఆపరేషన్ నిలపకుండా తుడిచి పెట్టేస్తాయని కేంద్ర హోం శాఖామంత్రి అమిత్ షా పదేపదే ప్రకటించటం గమనార్హం. కేంద్ర ఉక్కు పాదం నుంచి ఇక, వారు తప్పించు కోలేరన్నది తేటతెల్లమవుతోంది.

# కర్ణాటకను భయపెడుతున్న హార్ట్ ఎటాక్

**బెంగళూరు – ఆంధ్రనాడు**

కర్ణాటకలో గుండెపోటు మరణాలు కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా యువత గుండెపోటుతో మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య స్పందించి, కారణాలు తెలుసుకు నేందుకు కమిటీని ఏర్పాటు చేశారు. డాక్టర్ రవీంద్రనాథ్ నేతృత్వంలోని కమిటీ పది రోజుల్లో నివేదిక ఇవ్వనుంది. కొవిడ్ టీకాల ప్రభావం, ఇతర ఆరోగ్య సమస్యలపై అధ్యయనం చేయను న్నారు. ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం 'హృదయ జ్యోతి', 'గృహ ఆరోగ్య' పథకాలను అమలు చేస్తోంది. పూర్తి వివరాలు మీ కోసం...కర్ణాటకను హార్ట్ ఎటాక్ భయపెడుతుంది. గత కొన్ని రోజులుగా వరుసగా యువత గుండెపోటుతో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపుతుంది. కర్ణాటక యువతలో పెరుగుతున్న గుండెపోటు మరణాల పట్ల ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి కారణాలు గుర్తించి.. ఈ సమస్య పరిష్కారం కోసం ఒక కమిటీని కూడా నియమించారు.



గత నెలలో అనగా జూన్‌లో ఒక్క హసన్ జిల్లాలోనే ఇరవై మందికి పైగా గుండెపోటు కారణంగా మరణించడం చర్చనీయాంశంగా మారింది. మంగళవారం నాడు కూడా 27 ఏళ్ల సంజయ్ అనే యువకుడు గుండెపోటుతో చనిపోయాడు. ఈ గుండెపోటు మరణాలకు గల కారణాలు, ఇందుకు పరిష్కారం చూపా లంటూ సీఎం సిద్ధ రామయ్య జయదేవ హృద్రోగ ఆసుపత్రుల డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాథ్‌ను ఆదేశించారు. ఆయన నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీని నియమించారు. పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. దీని గురించి ఎక్స్ వేదికగా సిద్ధ రామయ్య పోస్ట్ చేశారు. యువకుల్లో ఆకస్మిక మరణాలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఫిబ్రవరి లోనే ఆదేశాలు జారీ చేశామని సీఎం సిద్ధరామయ్య ఈ సందర్భంగా తెలిపారు. గుండె సంబంధిత సమస్యలు ఉన్న వారిని పరీక్షించి, సమస్యలను విశ్లేషించాలని కమిటీకి సూచించారు. కొవిడ్ టీకాల ప్రభావం, గుండె సంబంధిత సమస్యలపై అధ్యయనం కొనసాగుతోందని సీఎం వెల్లడించారు. హసన్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆకస్మిక మరణాల వెనుక గల కారణాలను గుర్తించి.. వాటిని నివారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని బీజేపీ నేతలపై ఆయన మండిపడ్డారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం హృదయ జ్యోతి, గృహ ఆరోగ్య వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. యువత, అమాయక ప్రజల జీవితాలు తమకు చాలా ముఖ్యమని సీఎం సిద్ధరామయ్య ఈ సందర్భంగా స్పష్టం చేశారు. హసన్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ తరహా ఆకస్మిక మరణాల వెనుక ఉన్న అసలు కారణాలను గుర్తించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. వాటిని నివారించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. డాక్టర్ రవీంద్రనాథ్ మార్గదర్శకత్వంలోని నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. ఛాతిలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కర్ణాటకలో ఒక్కసారిగా ఇన్ని గుండెపోటు మరణాలు నమోదు కావడం పట్ల జనాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# నిఘా నీడలో ఎమ్మెల్యేలు

**విజయవాడ – ఆంధ్రనాడు**

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కొందరు ఎమ్మెల్యేలపై ఆగ్రహంతో ఉన్నారు. నాన్ సీరియస్ కేటగిరీ లోని ఎమ్మెల్యే జాబితా రెడీ అవుతుంది. ప్రజాసమస్యలు పట్టించు కోకుండా ఎమ్మెల్యేగా బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించకుండా సొంత పనులపైనే దృష్టి పెడుతున్న ఎమ్మెల్యేల జాబితాను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. వారు నియోజకవర్గానికి దూరంగా వ్యాపారాలు ప్రధానంగా వ్యాపకం చేసుకుంటూ కాలం వెళ్ల దీస్తున్న ఎమ్మెల్యేలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఇప్పటికే పార్టీ రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో గైర్హాజరయిన ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేసిన చంద్రబాబు నాయుడు యాభై మంది సమావేశానికి రాకపోవడానికి గల కారణాలను తెలుసుకుని వారిని వ్యక్తిగతంగా పిలిచి క్లాస్ పీకాలని నిర్ణయించారు. . కొందరు సమావేశానికి వచ్చి సంతకాలు చేసి వెళ్లడం కూడా చంద్రబాబు సీరియస్ అయ్యారు. పార్టీ అధినేతగా, ముఖ్యమంత్రిగా తాను సమావేశంలో ఎక్కువ సేపు సమావేశంలో గడిపితే కనీసం కూర్చునే ఓపిక లేని ఎమ్మెల్యేలను ఉపేక్షించడం అనవసరమని భావిస్తున్నారు. ఆధ్యాత్మక పర్యటనలకు, విదేశీ పర్యటనలకు వెళ్లడం మంచిదేనని, అయితే సమయం సందర్భం ఉండాలి కదా అని చంద్రబాబు నేతలను నిలదీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. నేటి నుంచి తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం ప్రారంభం కానుండటం, నెల రోజుల పాటు ఈ కార్యక్రమం జరగుతుండటంతో ఇది పూర్తయిన తర్వాత వ్యక్తిగతంగా ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిని పిలిచి క్లాస్ పీకే అవకాశాలు కనిపిస్తున్నాయి. . నాటా, అటా సభలకు ముందు గానే అమెరికా ప్రయాణం పెట్టుకున్న వారి విషయం లోనూ చంద్రబాబు ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిసింది. అయితే దీంతో పాటు ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమంలో ఎలా పాల్గొన్నారన్న దానిపై కూడా నివేదికలు తెప్పించుకునే అవకాశముంది.

ఎమ్మెల్యేలు స్వయంగా ఇంటికి వెళుతున్నారా?



లేక తమ అనుచరులును పంపుతున్నారా? అన్న దానిపై కూడా నివేదికలు ఎప్పటికప్పుడు కేంద్ర పార్టీ నుంచి నివేదికలు తెప్పించుకునే అవకాశాలున్నాయి. చంద్రబాబు పార్టీ పరమైన కార్య క్రమా లను నిర్లక్ష్యం చేస్తే సహించకూడదని నిర్ణయించు కున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉండని వారిని వదులుకునేందుకు కూడా సిద్ధమని చెబుతు న్నారు. ఇప్పటికి ఏడాదే అయింది కాబట్టి.. హెచ్చరికలు జారీ చేస్తున్నారని.. సీరియస్ గా తీసుకోని వారి విషయంలో.. తర్వాత ఎంత ఒత్తిడి చేసినా ప్రయోజనం ఉండదని అంటున్నారు.

# రెడ్ బుక్‌లో నెక్ట్స్ ఎవరు...?

**తిరుపతి– – ఆంధ్రనాడు**

ఎట్టకేలకు వల్లభనేని వంశీకి బెయిల్ దొరికింది ...140 రోజుల జైలు జీవితానికి మోక్షం లభించింది ...అయితే ఇప్పుడే వంశీని జైలు జీవితం విడిపోతుందా! లేక ఇంకేమైనా ఈ కథలో టెస్టులు ఉంటాయా? అన్న ప్రశ్నలు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నాయి. అయితే అనవసరంగా నోరు పారేసుకుని, రెడ్ బుక్ బాధితులుగా మారిన అనేక మంది ,ఇప్పటికే కారాగారంలో ఊసలు లెక్కపెట్టి వచ్చారు.... అందులో సినిమా రంగానికి చెందినవారు, పత్రికారంగానికి చెందినవారు, రాజకీయ రంగానికి చెందినవారు అన్న తేడా లేకుండా, ఎవరీ లెక్కలు వాళ్ళకి అప్పజెప్తుంది రెడ్బుక్ ....అయితే అందరికన్నా అగ్ర తాంబూలం ఈ రెడ్ బుక్కులో ఎవరికి అందబోతుంది ....ఇప్పటికీ రేట్ బుక్ లో మొదటి పేజీ మాత్రమే చూస్తున్నారని చెబుతున్న టిడిపి కార్యకర్తల మాటల్లో ఆంతర్యం ఏంటి ? రెడ్ బుక్ లో తదుపరి పేజీల్లో ఎవరెవరి పేర్లు పొందుపరిచి ఉన్నాయి. నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది ...అనే సామెత ఉంది ....పెద్దవాళ్లు ఊరికే అనలేదా మాట ...ఎక్కడైతే అనవసరంగా నోరు పారేసుకుంటామమో ,అక్కడ మన ఉనికికే ప్రమాదం ఏర్పడుతుంది... అని పెద్దలు ముందే గమనించబట్టి ఈ సామెతలు కనిపెట్టి ఉంటారు.... అయితే ఇటీవల రాజకీయాల్లో ఈ మాటను ఎవరు వినడం లేదు సరి కదా, పెడ చెవిన పెడుతున్నారు ... దీంతో వాళ్లు వీళ్ళు అని తేడా లేకుండా, ప్రతి ఒక్కరు సమస్యల్లో ఇరుకుంటున్నారు .. అలాంటి బాపతే గడిచిన కొన్నాళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో జైలలో కాలక్షేపం చేస్తున్న నాయకులు... మాజీ ఎంపీ నందిగం సురేష్, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్, సినీ నటుడు పోసాని కృష్ణమురళి, బోరుగడ్డ అనిల్ కుమార్, ఇప్పుడు తాజాగా 140 రోజులు జైలు జీవితానికి బెయిల్ తీసుకున్న వల్లభనేని వంశీ,,, వీరంతా వేరే వేరే కేసుల్లో జైలు జీవితం అనుభవించిన దీనంతటి సారాంశం అధికారంలో ఉన్నప్పుడు నోరు పారేసుకున్నారు అన్న విషయం తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలకు తెలియంది కాదు.... అయితే ఇప్పటికీ



వల్లభనేని వంశీ జైలు జీవితం కథకు ఫుల్ స్టాప్ పడినట్లేనా లేక ఇతర వ్యవహారాల్లో మళ్ళీ శ్రీకృష్ణ జన్మస్థానం వల్లభనేని వంశీని వెంటాడుతుందా అన్న ప్రశ్న కూడా ఉంది. ఒక్క వల్లభనేని వంశీ నే కాదు,... ఎవరైతే గతంలో నోరు పారేసుకున్నారు వాళ్ళందరికీ శ్రీకృష్ణ జన్మస్థానం రుచి చూపించాలని ప్రయత్నం అయితే గట్టిగానే జరుగుతుంది ....అలాంటప్పుడు ఒళ్ళు ,నోళ్ళు దగ్గర పెట్టుకొని మసులుకోవాలన్న హెచ్చరికలు కూడా వినపడుతున్నాయి... ఈ హెచ్చరికలు విషయం పక్కనపెడితే, ఇప్పుడు రెడ్ బుక్ లోని మొదటి పేజీ నడుస్తుంది ....ఈ రెడ్బుక్ లోని మొదటి పేజీలో ఇంకెన్ని పేర్లు ఉన్నాయి? చివరి పేజీకి వచ్చేసరికి ఎంతమంది నాయకులు జైల్లో మగ్గాల్సి వస్తుంది అన్న చర్చ కూడా జరుగుతుంది ....ఇక తాజాగా వినిపిస్తున్న పేర్లు టిడిపి వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తుంది... టిడిపి సోషల్ మీడియాలో కొందరి వైసీపీ నాయకుల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి....సీదిరి అప్పలరాజు నుండి ,కొడాలి నాని వరకు ఆ లిస్టులో పేర్లు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. అందులో ప్రముఖంగా వినిపిస్తున్న పేర్లు, సీదిరి అప్పలరాజు, రాంగోపాల్ వర్మ ,శ్రీరెడ్డి మాజీ మంత్రులు,పేర్ని నాని , జోగి రమేష్, అంబటి రాంబాబు విడదల రజిని , మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ లాంటి వారి పేర్లు రెడ్ బుక్ లో ప్రముఖంగా ఉన్నట్లు చర్చ జరుగుతుంది....

అయితే ఇందులో ఇప్పటికే కొంతమందికి,కొన్ని కేసులలో నోటీసులు వచ్చిన, తమకున్న టాలెంట్ ఉపయోగించి కోర్టులకు వెళ్లి కొంత ఉపశమనం పొందారు ...అయితే రాబోయే రోజుల్లో వీళ్ళందరికీ మరోసారి రెడ్బుక్ వ్యవహారాన్ని పరిచయం చేపించాలని టిడిపి శ్రేణులు ఉవ్విల్లు ఊరుతున్నట్లు తెలుస్తోంది.. . చంద్రబాబుకు మైండ్ పోయిందని ట్రీట్మెంట్ చేయించాలని, వయసును కూడా గౌరవించకుండా ఇష్టరాజ్యంగా మాట్లాడిన మాజీ మంత్రి అప్పలరాజు, ఇప్పుడు రెడ్ బుక్ లోని మరో పేజీలో ఉన్నట్లు చర్చ జరుగుతుంది అంతేకాదు వల్లభనేని వంశీకి ఆత్మీయ మిత్రుడు, టిడిపికి గతంలో కొరకరాని కొయ్యగా మారి ఇప్పుడు చడిచప్పుడు లేకుండా అనారోగ్య సమస్యలతో హైదరాబాదులో మకం వేసి ఉంటున్న కొడాలి నాని కి , రెడ్ బుక్కు లో ప్రముఖ పేజీ ఉన్నట్లుగా చర్చ జరుగుతుంది .... దీంతోపాటు టిడిపిపై తీవ్ర పదజాలంతో వ్యాఖ్యలు తో పాటు ఇటీవల పోలీసులపై కూడా దూకుడు ప్రదర్శించిన, మాజీ మంత్రి అంబటి రాంబాబు, జగన్ పర్యటనలో ఇద్దరు వ్యక్తుల మరణాలకు కారణమైన నాయకులకు త్వరలోనే కేసుల చిట్టా పరిచయం కాబోతుందని ప్రచారం జరుగుతుందిమరి రాబోయే రోజుల్లో కారాగారంలో కాలక్షేపం చేసే నాయకులు వీళ్లేనా? టిడిపి క్యాడర్ చేసుకుంటున్న,చర్చలో నిజం ఎంతో అబద్ధం ఎంతో టిడిపి నేతలకే తెలియాలి ....అయితే టిడిపి కార్యకర్తలు మాత్రం చేసిన తప్పుకే వాళ్ళు శిక్ష అనుభవిస్తున్నారు కానీ, టిడిపి వ్యక్తిగతంగా ఎవరిని టార్గెట్ చేయలేదనేది చెబుతున్న మాట .... సరే ఎవరి మాట ఎలా ఉన్నా జరుగుతున్న పరిణామాలు పరిశీలిస్తే, ఒక పద్ధతి ప్రకారం రెడ్ బుక్ లో పేజీల్లో ఉన్న నాయకులకు ట్రీట్మెంట్ జరుగుతుందనేది వాస్తవం. మరి ఈ తదుపరి పేజీల్లో ఉండే తదుపరి నాయకులు ఎవరో కాలమే నిర్ణయించాలి

Printed, Published Edited and Owned by M.HARIBABU, Printed at AKSHARA PRINTERS, 1st Floor, SSS Complex, Air Bypass Road, Tirupati Town, Tirupati District, A.P., Published at AKSHARA PUBLICATIONS, Tirupati, Editor : M.Hari Babu , Cell : 9490400684, RNI: 2009/28733